అమృతాంజనవారి
గ్రామరమంధు
Amrutanjan
FINGWORM OINTMENT
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
నొప్పులకు
అద్భుతము

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 336 FOUNDED BY BRAHMANAKA K. NAGESWARA RAO గురువారం 12-3-1959 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

ఎన్. జి. వోల కనీసకోర్కెల పరిశీలనకు ఇద్దరుమంత్రుల నియామకం

ప్రభుత్వంపై సభాపతి విసుర్లు

మంత్రులంతా గైరు హాజరైనందుకు

న్యూఢిల్లీ, మార్చి 10: బడ్జెట్ లాంటి ప్రధానమైన అంశాన్ని గురించి చర్చ జరుగుతున్నప్పుడు 'సభను ఉద్దేశించినందుకు, సభాపతి శ్రీ మావళంకర్, అనంతశయనం అయ్యంగార్, ప్రభుత్వాన్ని నేను మందలించాను.'

సాయంత్రం అయిదు గంటలకు, ఒకరిద్దరు ఉపమంత్రులు మినహా, మిగతా మంత్రులందరు గైరు హాజరైనందువల్ల సభాపతి పైవిధంగా అన్నారు.

సభాపతి గొంతెత్తి పెద్దగా యిలా అన్నారు: "ఒకరిద్దరు ఉపమంత్రులు తప్ప, ఒక్కమంత్రి గూడా సభలో లేరు. ఇది చాలా తీవ్రమైన సంగతి. జనరల్ బడ్జెటు ముఖ్యమైన విషయం. సభను యిట్లా నిర్లక్ష్యం చేయటంలో అర్థం ఏమిటి? కనీసం పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి గూడా యిక్కడ లేరు. ఇది చాలా విపరీతంగా ఉంది. మనం యిక్కడ చేస్తున్న పని ఏమిటి?" అని సభాపతి గట్టిగా మందలించారు.

ఇంతలో ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బిరాసూభగత్ కల్పించుకొని, ఆర్థికమంత్రి ఎగువసభలో, బడ్జెట్‌పై జరిగిన చర్చకు సమాధానం చెపుతున్నారు' అని అన్నారు. సభాపతి 'మళ్ళీ అడుగుగా, మరి తతిమ్మా మంత్రులు మంత్రులు ఉపమంత్రులు ఏమైపోయారు. ఈ సభను గౌరవించకపోవటం విచిత్రంగా ఉంది' అని అన్నారు.

వేతనసంఘ సిఫార్సులలో లోపాల సర్దుబాటుకు ప్రభుత్వ కృషి

క్రమశిక్షణ లోపించిన ప్రభుత్వ పాఠశాలలు మూసివేయాలని మంత్రివర్గ ఆదేశం

హైదరాబాదు, మార్చి 11: ప్రభుత్వ నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల కనీసకోర్కెలుగురించీ, వేతననిర్ణయసంఘ సిఫార్సుల అమలులో కనబడుతున్న అవకతవకలుగురించీ పరిశీలించవలసిందిగా మంత్రివర్గం ఇద్దరు సీనియరుమంత్రులను—శ్రీ కళావెంకటరావు, కె. వి. రంగారెడ్డిగార్లను—కోరినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

మంత్రివర్గం నిన్న సాయంకాలం సమావేశమై ఈ విషయాన్ని సాకల్యంగా చర్చించింది.

నిన్న ఉదయం నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల ప్రతినిధులు వేతననిర్ణయ సంఘం అధ్యక్షులు, ఆర్థికమంత్రి అయిన శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని తమకనీస కోర్కెలుగూర్చి మాట్లాడారు. మళ్ళా ఇవ్వాళకూడ కలుసుకున్నారు. ఈ సమావేశాలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయికూడ హాజరయ్యారు.

పాఠశాలల్లో క్రమశిక్షణ

రాష్ట్రంలోని పాఠశాలలో క్రమశిక్షణ నిలబెట్టుటకు కఠిన చర్యలు తీసుకోవాలనికూడ మంత్రివర్గం నిశ్చయించినట్లు తెలుస్తోంది విద్యార్థులు అల్లరిగా ప్రవర్తించినప్పుడు విద్యాలయాలను మూసివేయవలసిందని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం ఆదేశాలు పంపవచ్చునుకుంటున్నారు. క్రమశిక్షణ లోపిస్తే గ్రాంటులు నిలిపివేస్తామని ప్రవేటు పాఠశాలల యాజమాన్యాలకు హెచ్చరిక చేయదలిచారు. విద్యార్థులు తమకేమైనా ఇబ్బందులువుంటే వానిని పాఠశాలల ఇన్‌స్పెక్టర్లకు, జిల్లా విద్యాధికార్లకు తెలుపుకొని పరిష్కరించుకోవచ్చు. విద్యార్థులలో విధేయత, అణకువ అలవర్చేని మిత్తం రాష్ట్రంలోని ప్రతిపాఠశాలకు తగిన దండనలు సంఘాలను ఏర్పాటు చేయాలని కూడ ప్రభుత్వంవారు ఉద్దేశించారు.

భార్య బ్రతికివుండగా మరొక వివాహం చేసుకోకూడదనీ, భార్య వున్న పురుషుని ఆడ ఉద్యోగి వివాహమాడరాదని ప్రభుత్వోద్యోగుల నడతకు సంబంధించిన నిబంధనలలో 30 వ నిబంధనను ఖచ్చితంగా అమలు జరపాలని కూడ మంత్రివర్గం నిశ్చయించారు.

స్టేటుబ్యాంకునుండి విజయవాడలోని ఆంధ్రరాష్ట్ర సహకార బ్యాంకు చెయ్యదలచినరు. 50 లక్షల ఋణమునకు, రిజర్వుబ్యాంకునుండి హైదరాబాదు సహకార కేంద్ర బ్యాంకుచేసే రు 100 లక్షల అప్పుకు హామీ వుండాలనికూడ నిశ్చయించినట్లు తెలుస్తోంది.

శాసన మండలికి ఉపఎన్నిక

ఏప్రిల్ 19న పోలింగు

న్యూఢిల్లీ, మార్చి 10: శ్రీ గుమ్మల రంగారావు నాయుడు మరణంవల్ల ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడానికి సర్కార్లు (అధ్యాపకుల) నియోజకవర్గం నుంచి 1959మార్చి 20వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాలని నిర్ణయించారు.

నామినేషను పత్రాలు మార్చి 28న పరిశీలిస్తారు. అభ్యర్థిత్వాల ఉపసంహరణకు గడువు తేదీ మార్చి 26 అవసరమైతే ఏప్రిల్ 19న పోలింగు జరుగుతుంది.

కృష్ణమాచారి పై కుట్ర

ఇద్దరుపార్టీ ఉన్నతాధికార్ల అరెస్టు: ఇటాలియన్ పత్రిక వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 10: సోవియట్ ప్రధానమంత్రి శ్రీ నికితాక్రుష్చేవ్‌కు వ్యతిరేకంగా కుట్రచేశారన్న ఆరోపణపై సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ఉన్నతాధికారులను యిద్దరిని అరెస్టుచేశారని, ఇటాలియన్ వార్తాసంస్థ 'అజెంజియా కాంటినెంటేల్' నేడొక వార్త ప్రకటించింది.

కమ్యూనిస్టుదేశాల్లో జరిగే పరిణామాలను గురించి, యీవార్తాసంస్థ, యిదివరలో నమ్మకమైన వార్తలనుగా అందజేసివుంది. ఇప్పుడు అరెస్టయిన వున్నతాధికారుల పేర్లు, ఇవాన్ వాసిలేవిచ్ కాపిటనోవ్, (పార్టీ మాస్కో ప్రాంతీయ సంఘ ప్రథమ కార్యదర్శి). శ్రీ జికోలాయ్‌ఖిలియోడొరోవ్ ఇగ్నటోవ్ (మాస్కో ప్రాంతం అగ్రనాయకుడు) అని యీసంస్థ బయటపెట్టింది.

సంజాయిషీగూడా అడగకుండా వీరినిద్దరినీ మార్చి 8 న ఉద్యోగం నుంచి తొలగించటం జరిగింది.

నిర్దిష్టమైన వర్గాలద్వారా యీ వార్త అందినట్లు చెర్కాంటూ ఇటలీ వార్తాసంస్థ యింకా యీ విధంగా వెల్లడించింది: "ఈఅరెస్టు ఉత్తరువులను శ్రీ క్రుష్చేవ్ స్వయంగా జారీచేశారు. ఇటీవల జరిగిన సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 21వ సమావేశంలో, పార్టీ వ్యతిరేక వర్గానికి చెందిన సభ్యులను తొలగించాలని ఒక ప్రతిపాదన జరిగింది. దీనిని బలపరచ వద్దనిచాలా మంది ప్రతినిధులకు సలహా యిచ్చినవారెవరో కనిపెట్టటానికి, శ్రీ క్రుష్చేవ్ అధికారికంగా విచారణ జరిపించారు ఈ తొలగింపులకు అనుకూలంగా వోటుచేయవద్దని చాలామంది మాస్కో ప్రతినిధులు, ముఖ్యంగా మార్షల్, జనరల్ హోదాలోగల వారికి సలహాయివ్వటం జరిగింది. దీనికి కారణం క్రుష్చేవ్‌ను వ్యతిరేకంగా కుట్రపన్నేవారు, ఆయను పదవినుంచి త్వరలోనే అధికారాన్ని గుంజుకోవచ్చునని, వారి పార్టీశాఖలు హామీలిచ్చాయి."

సోవియట్ నాయకునికి వ్యతిరేకంగా, యీ సమావేశంలో ప్రతిఘటన తెచ్చారని కాపిటనోవ్, ఇగ్నటోవ్‌లపై ఆరోపణ జరిగిందని యీ ఇటలీ సంస్థ తెలిపింది.

పారిస్, మార్చి 10: రెండు రోజులుగా బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, ఫ్రెంచి అధ్యక్షుడు డిగాలీలు జరుపుతున్న చర్చలు ఆశ్చర్యాయి. విధానంలోనూ, లక్ష్యాలలోనూ తమకు ఏకీభావం కుదిరినట్లు శ్రీ మాక్మిలన్ లండన్ బయలు దేరబోయేముందు చెప్పారు. ఫ్రెంచి అధ్యక్షుడు శ్రీ డిగాలీ కూడా విలేఖరులతో ఈ సంగతే చెప్పారు.

మహాత్మాగాంధి స్మృతి చిహ్నం

నిర్మాణానికి ఆరేండ్లు పడుతుందట

న్యూఢిల్లీ, మార్చి 10: రాజఘాట్‌లో నిర్మింపదలచిన మహాత్మాగాంధి స్మృతిచిహ్నానికి మొదటిదశలో పాతికలక్షలూ, రెండవదశలో 21 లక్షలూ ఖర్చు కాగలవని వుజ్జాయింపుగా అంచనావేసినట్లు పనులశాఖ ఉపమంత్రి శ్రీ అనిల్‌చందా రాజ్యసభలో తెలిపారు.

ఈ స్మృతిచిహ్నం నిర్మాణానికి సంబంధించిన ప్లానులు వేయటం జరుగుతోందనీ, అవి వచ్చాక వివరమైన అంచనాలు వేయబడతాయనీ, నిర్మాణం మొదటిదశ రెండవ ప్రణాళికాకాలంలో ప్రారంభమైనాలు గేండ్లుజరుగుతుందనీ, రెండవదశకు రెండుసంవత్సరాలు పడుతుందనీకూడా ఆయన చెప్పారు.

ఈనిర్మాణం మనదేశంలో తరతరాలుగా వస్తున్న పద్ధతిని జరగటం లేదనీ కనుకనే ఇంతకాలం పడుతోందనీ, ముందు మట్టితో 17 అడుగుల ఎత్తు వుండే దిమ్మను లేపాలనీ, ఆ మట్టి కుదటబడి, ముందుముందు దిమ్మ కుంగకుండా చూడాలనీ, అందుకు వ్యవధానం కావాలని ఆయన అన్నారు.

పశ్చిమ బెర్లిన్ కృష్చేవ్ కొత్తసూచనపై అమెరికా వ్యాఖ్య

వాషింగ్టన్, మార్చి 10: పశ్చిమ బెర్లిన్‌ను స్వతంత్ర నగరంచేసి అగ్రరాజ్యాల సేనలను కొపుదలగా ఉంచాలంటూ క్రుష్చేవ్ కొత్తగా చేసిన సూచన కేవలం అస్పష్టంగా ఉందని అమెరికా విదేశాంశాఖ ప్రతినిధి లింకన్‌వైట్ వ్యాఖ్యానించారు.

పశ్చిమ బెర్లిన్‌నుంచి పాశ్చాత్య సేనలు వైదొలగాలని, ఆ నగరాన్ని నిస్సైన్యం చేయాలని ఇదివరలో చేసిన సూచనకు ఇది పూర్తిగా విరుద్ధం అని ఈ ప్రతినిధి అన్నారు.

డీసెల్ నూనె పన్నులో రైతులకు రాయితీ

మొరార్జీసూచన: ఖండసారిపన్ను తీసివేయడానికి నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 10: వ్యాపారసంస్థలపై నవిధించిన పన్నులలో దోషాలు ఏమన్నా వున్నట్లయితే వాటిని పరిశీలించి పరిష్కరించడానికి తన కేమీ అభ్యంతరంలేదని, అయితే ఈ పరిష్కారాలవల్ల ప్రభుత్వానికి వచ్చేఆదాయం ఎంతమాత్రం తగ్గకుండా వుండాలన్నదే తన లక్ష్యం అని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ నేడు రాజ్యసభలో బడ్జెటు చర్చకు సమాధానం ఇస్తూ తెలియజేశారు.

ఖండసారిమీద, డీసెల్ నూనెమీద ఏదో దురుద్దేశం పెట్టుకొని తాము పన్ను విధిస్తున్నట్లు కొందరు సభ్యులుచేసిన వాదాన్ని శ్రీ మొరార్జీ ఖండించారు. ఈ రెండు పన్నులను ఆయన గట్టిగా సమర్థించారు.

డీసెల్ నూనెమీద పన్నును గురించి మాట్లాడుతూ ఆయన ఇట్లా అన్నారు: "ఈ నూనె విషయంలో రైతులకు ఏమన్నా రాయితీ ఇవ్వడం సాధ్యమవుతుందేమో ఆలోచిస్తాను. అయితే ఈ రాయితీలను దుర్వినియోగంచేస్తేమాత్రం సహించడం అంటూ వుండదు. రోడ్డు-రైలు రవాణా పోటీని దృష్టిలో పెట్టుకుని, రోడ్డు రవాణాను దెబ్బతీయ్యడానికి ఈపన్ను మేము విధిస్తున్నామని కొందరు అంటున్నారు. అటువంటి దురుద్దేశం ఇందులో ఎక్కడాలేదు. నూనెను పొదుపుచెయ్యడంకోసమే ఈ పన్ను విధించబడుతోంది. పెట్రోలు అయితే పుష్కలంగా దేశంలోదొరుకుతుందిగాని, డీసెల్ నూనెను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవలసివస్తోంది. ఇది ఇట్లానే సాగుతూ వుంటే 1968 నాటికి సర్వం అస్తవ్యస్తం అయిపోతుంది.

"ఖండసారిమీద పన్ను వేశామని గూడా సభ్యులు కోపగించుకున్నారు. కాని ఇప్పుడుగూడా కుటీరపరిశ్రమల వల్ల తయారవుతున్న ఖండసారిని ఈ పన్నుల్లోంచి మినహాయించాము. తెల్ల పంచదారకు, ఖండసారి పంచదారకు ధరలో ఇప్పుడు 13 రూపాయలు తేడా కన్పిస్తోంది. ఈ పన్ను విధించినా, ఇంకా 8 రూపాయలు తేడా వుంటుంది. అందువల్ల ఇక్కడ ఒకరిని దెబ్బతీస్తున్నామన్న మాటేవచ్చేందుకు ఆస్కారంలేదు.

మద్యనిషేధం

బడ్జెట్టుమీద ఈ సభలోజరిగిన చర్చలలో మద్యనిషేధాన్నిగూర్చిన ప్రసక్తి గూడా వచ్చింది. మద్యనిషేధంవల్ల ప్రభుత్వానికి రావలసివున్న ఆదాయం వృథా అయిపోతున్నదని కొందరు వాదించారు. ఈ రకం వాదాన్ని ఖండిస్తూ శ్రీ మొరార్జీ ఇల్లాచెప్పారు "మద్యనిషేధం అమలుపరచడంవల్ల పూర్వం ఈ మద్యంమీద పన్నులవల్ల ప్రభుత్వం గడిస్తున్న ఆదాయం ఇప్పుడు లేకుండా పోయిందని కొందరు బాధపడ్డారు. ఎవరో అన్నారంటే నేను బాధపడేవాణ్ణి కాదుకాని కాంగ్రెసు వాదులుగూడా ఈ విధంగా మాట్లాడ్డం చూస్తే, నాకు బాధకల్గుతోంది. ఎంతోకాలంనుంచిగూడా ఈ మద్యనిషేధం కావాలని కాంగ్రెస్ చెబుతూ వచ్చింది. ఇప్పుడు దాన్ని ప్రవేశపెట్టగా, అదివిఫలమైందని అంటున్నారు. నేను ఆమాట ఒప్పుకోను. దాన్ని అమలుపరచడంలో దోషాలు వున్నాయంటారా, ఆ దోషాలను తొలగజెట్టుకోవాలిగాని, అసలు మద్యనిషేధాన్నే ఎత్తివేయ మనడం తగదు. బొంబాయిలో యీ మద్యనిషేధం పాడైపోయిందని, దొంగసారాయి వ్యాపారం జరుగుతోందని ఇంకోవాదం విన్పిస్తోంది. దొంగసారాయి, దొంగబట్టీలు వున్నమాట నిజమే. అయితే వాటికివున్న వ్యాప్తి యెంత? యీ పని ఎంతదూరం పోతోంది? ఇప్పుడు మద్యనిషేధాన్ని రద్దుచేస్తే, ఇదంతా తగ్గిపోతుందా?

"ఢిల్లీకి సమీపంలో ఒక రాష్ట్రం వుంది. అక్కడ మద్యనిషేధం లేదు. దొంగసారాయి వ్యాపారం, దొంగబట్టీలు, యీ రాష్ట్రంలో వున్నంతగా మరో రాష్ట్రంలో లేవు. బొంబాయిలో దొంగ వ్యాపారానికి మద్యనిషేధం కారణంకాదు. భవలు కారణం. ఇక మద్యనిషేధంయొక్క ఫలితాలంటారా, పూర్వం త్రాగుబోతులుగా వున్నవాళ్ళలో 100 కి 80 మందియిప్పుడు, త్రాగడంలేదు. 100 కి 20 మందిమాత్రం తాగుతున్నారు. ఇదిలాభం అంటారా, కాదంటారా?"

ఈ సందర్భంలో డా॥ కుంజ్రూ కల్పించుకొని, మద్యనిషేధము, మద్యపాన నియంత్రణలను గురించి తాము ఆలోచిస్తున్నామే గాని, మద్యనిషేధాన్ని గూర్చి, విశ్వంఖలమైన త్రాగుడునుగూర్చి మాట్లాడ్డంలేదని అన్నారు.

అందుమీదట శ్రీ మొరార్జీ అందుకొని ఇల్లా అన్నారు: "ఉంటే మద్యనిషేధం వుండవలసిందే గాని, మద్యపాన నియంత్రణం అంటూ ఎక్కడా వుండదు. ఇందులో సుధ్యమార్గం అగమ్యం అని నా అభిప్రాయం. మద్యనిషేధం పెట్టడంవల్ల ఆదాయం తగ్గిపోతుందని అంటారా, నేను ఆమాట నిజం కాదంటాను. బొంబాయిలో మద్యనిషేధం అమలులో వుంది. దేశంలో అన్నిరాష్ట్రాల ఆదాయం కన్నా, బొంబాయి రాష్ట్రం ఆదాయం ఎంతో మేరుగ్గా వుంది. ఇతర రాష్ట్రాలకు, దానికి పోలికేలేదు."

ఆ తర్వాత శ్రీ మొరార్జీలోటు భర్తీ ద్రవ్య విధానాన్ని గురించిమాట్లాడారు. క్రింగుమీదు ఎదగకుండా ఈ లోటు భర్తీ ద్రవ్య విధానాన్ని అనుసరించడంలో తప్పు విశ్వాసంచేదని, అయితే ఆ పద్ధతిని కొంతమేరకైనా అనుసరించకపోతే పనిజరిగే ఎత్తులేదని తెలియ

(2 వ పేజీ చూడుడు)

వెంటనే సేవా సహకార సంఘాల ఏర్పాటు: ఆతర్వాత సమష్టి సేద్యం

రాష్ట్రప్రభుత్వ విధానం: శాసన సభలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 11: నాగపూర్ కాంగ్రెస్ తీర్మానాలను అనుసరించి రాష్ట్రప్రభుత్వం ముందు సేవాసహకార సంఘాలను నెలకొల్పుతుందని, ఆ తర్వాత సహకార సమిష్టి వ్యవసాయక్షేత్రస్థాపనకు పూనుకుంటుందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

"ఈ సహకార వ్యవసాయక్షేత్రాలను స్వచ్ఛందమార్గాలను అనుసరించిమాత్రమే ఏర్పాటుచేస్తాము. ఈ స్వచ్ఛంద సహకారవ్యవసాయానికి, అంతకుముందు ఏర్పడే సేవా సహకార సంఘాలు దారిచేస్తాయి" అనిగూడా ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ఇప్పుడు సహకార సమష్టి వ్యవసాయ క్షేత్రాలు ఏమీ లేవనీ కొన్ని సమష్టివ్యవసాయక్షేత్రాలు మాత్రం వున్నాయని, ఇవి అయినా ప్రయోగాత్మకంగా పనిచేస్తున్నాయని ముఖ్యమంత్రి తెలియజేశారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ జాగిరెడ్డి ప్రశ్నకు సహకార మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ ఇచ్చిన సమాధానాన్ని గురించి ఏర్పడ్డ అనుమానాలను పారద్రోలే నిమిత్తం ముఖ్యమంత్రి కల్పించుకుని పై సంగతులు తెలియజెప్పారు. ఇంతకుముందు శ్రీ జాగిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా సహకార మంత్రి, రెండో ప్రణాళిక కాలంలో ప్రభుత్వం 53 సహకార వ్యవసాయ సంఘాలను ప్రారంభించాయిస్తున్నదని, నిజానికి ఇప్పుడు కొన్ని అటువంటి సంఘాలు పనిచేస్తున్నాయనీ తెలియజేశారు.

ఈ ప్రత్యుత్తరంపై బయలుదేరిన అనుమానాలను పారద్రోలే నిమిత్తం ముఖ్యమంత్రి కొన్నించుకొని ఇల్లా అన్నారు: ప్రస్తుతం రాష్ట్రంలో పని చేస్తున్న సహకార క్షేత్రాలకు, నాగపూర్ తీర్మానంలో చెప్పబడినటువంటి వ్యవసాయక్షేత్రాలకు తేడా వుంది. అవి ఇవి ఒక్కరకానివి కావు. కాంగ్రెస్ నిర్ణయాలను ప్రభుత్వం విధిగా అమలుపరుస్తుంది. అయితే అటువంటి ఘనరాహ విషయాన్నిగూర్చి చర్చించడానికి ఇది సమయంకాదు".

ఈ ప్రత్యుత్తరంవల్ల ఏర్పడ్డ గందరగోళానికి, ఇంగులో వాడినమాటలు,

(2 వ పేజీ చూడుడు)

ప్లానింగ్ కమిషన్ జాయంట్ సెక్రటరీ

శ్రీ వి. కె. రావు నియామకం

హైదరాబాదు, మార్చి 11: శ్రీ వి. కె. రావు ఐ. సి. ఎస్. ప్లానింగ్ కమిషన్ జాయంటు కార్యదర్శిగ వెడుతున్నారు. అందువలన పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ప్రసాద్‌ను నిర్మాణశాఖ కార్యదర్శిగా నియమించారు. ప్రస్తుతం ఎరువుల కర్మాగార ప్రత్యేకోద్యోగిగ వుంటున్న శ్రీ పి. యం. నాయక్ ఐ. సి. ఎస్. ను పరిశ్రమలశాఖ కార్యదర్శిగ నియమించారు.

హైదరాబాదు, మార్చి 11: కాళేశ్వరం రహదారిలో కృష్ణానదిపై రంగపూర్ వద్ద నిర్మించే వంతెనకు కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావు ఏప్రిల్ 6 న శంకుస్థాపనోత్సవం జరుపుతారని తెలుస్తున్నది.

ఇరాక్ విప్లవం అణచివేత

దేశంప్రశాంతంగా ఉన్నట్లు బాగ్దాద్ రేడియో ప్రకటన

బేరూట్, మార్చి 11: ఉత్తర ఇరాక్‌లో మూరోడుజుల క్రితం ప్రారంభమైన తిరుగుబాటు అణిచివేయ బడిందని బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

తిరుగుబాటుదారుల ప్రధాన కేంద్రమైన మోసూల్‌లో సాయంత్రం 7 గంటలనుంచి ప్రొద్దున 6 గంటలవరకు కర్ఫ్యూ అమలు చేస్తున్నారనీ, దేశం అంతా ప్రశాంతంగా వున్నదనీ కూడా ఆ రేడియో ప్రకటించింది.

గతరాత్రి చాలా ప్రొద్దుపోయేవరకూ మోసూల్‌లో చెదురు చెదురుగా పోరాటాలు జరిగినట్లు అక్కడినుంచివచ్చిన రేలు వచ్చినవని మధ్యప్రాచ్య వార్తాసంస్థ తెలుపుతోంది.

తిరుగుబాటు నాయకుడు కర్నల్ షావాఫ్‌తోబాటు రవపటాలానికి చెందిన సైనికోద్యోగులు చాలామంది చంపివేయబడినారట.

ఇరాక్ విమానాలు మోసుల్ చుట్టుపట్ల గ్రామాలపై రాకెట్లు, మరతుపాకులు పేల్చినవనీ, ఆ గ్రామాలలో మంటలు ఎగయటం కనిపించిందనీ కూడా ఆ వార్తాసంస్థ తెలుపుతోంది.

బాగ్దాద్‌లో ఇవ్వాళ ప్రధాని జనరల్ కాశింకు జేజేలు కొడుతూ పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిగాయి.

మోసుల్‌నుంచి పోలీసులూ ప్రజలూ ప్రధానమంత్రికి 'నీచుడైన దేశద్రోహి కర్నల్ షావాఫ్‌ను హతమార్చాము' అని తెలిపి గాం ఇచ్చారట.

గంగ నదిలో 10 మంది తెలుగు యాత్రికుల మృతి

రాజఘాట్ వద్ద పడవ ప్రమాదం

["ఆంధ్రపత్రిక" ప్రతినిధి]

వారణాశి, మార్చి 10: విశాఖపట్టణం చేరువలోని గ్రామాలనుంచి వచ్చిన 57 మంది యాత్రికులున్న పడవ ఒకటి రాజఘాట్ వద్ద గంగానదిలోని కొయ్యదూలంతో ఢీకొట్టి బద్దలయి పోయినది. నలుగురు స్త్రీలూ, ముగ్గురు పిల్లలతోసహా పదిమంది నదిలో మునిగిపోయినారు. ఆగుగురిని ఆసుపత్రిలో చేర్చారు. వారిస్థితి ప్రమాదకరంగా ఉన్నదట. మిగతా యాత్రికులు ఏదో విధంగా తప్పించుకొని బయటపడ్డారు. ఏటిఒడ్డునుంచి 15 అడుగుల దూరంలో సుమారు ఆరు అడుగులలోతు నదిలో ఈ ప్రమాదం జరిగింది.

శివరాత్రి నాడు గంగానదిలో స్నానం చేసేందుకని ఈ 57 మంది యాత్రికులూ వారంరోజుల కిందట ఇక్కడికి వచ్చారు. సంచలిగి సందర్భంలో నదిలో స్నానం చేసేందుకని మూడుజట్లుగా మూడు పడవలతో నేటి ఉదయం బయలుదేరారు. దోవలో భీమేశ్వర ఘాట్ వద్ద దిగి అందరూ ఒకే ఒక పడవలో ఎక్కారు. ఆ పడవ 25 మందిని మాత్రమే మోయ్యగలదు. వరుణసంగమంనుంచి తిరిగి వస్తూండగా మాలవ్యా వంతెనవద్ద ఈ ప్రమాదం సంభవించింది. మరణించిన వారిపేర్లు: (1) లాది శంకరనారాయణ (2) ఆయన భార్య లాదిపార్వతి, (3) వారి ముగ్గురు పిల్లలు. (4) గన నారాయణమ్మ, (5) భమ్మి బ్రాహ్మణి, (6) చింతలపాటి అప్పల నరసమ్మ, (7) సుప్రపరి జగ్గారావు (8) పులిలక్ష్మణ. మిగిగిన పిల్లలతోసహా మొత్తం పదిమంది.

ఈ సంగతి తెలియరాగానే అగ్నిప్రమాద నివారణశాఖదళం వెళ్ళి శవాలను బయటికితీశారు.

ఒక కుటుంబంలో తల్లిదండ్రులూ, ముగ్గురు అక్కలూ మరణించగా ఆరు సంవత్సరాల శిశువుమాత్రం బతికిబయటపడింది. ఈ సందర్భంలో ముగ్గురు పడవల మనుషులను పోలీసులు అరెస్టు చేశారు.

క్రిస్టోఫర్ పై కుట్ర

ఇద్దరుపార్టీ ఉన్నతాధికార్ల అరెస్టు: ఇటాలియన్ పత్రిక వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 10: సోవియట్ ప్రధానమంత్రి శ్రీ నికితాక్రుష్చేవ్‌కు వ్యతిరేకంగా కుట్రచేశారన్న ఆరోపణపై సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ఉన్నతాధికారులను యిద్దరిని అరెస్టుచేశారని, ఇటాలియన్ వార్తాసంస్థ 'అజెంజియా కాంటినెంటేల్' నేడొక వార్త ప్రకటించింది.

కమ్యూనిస్టుదేశాల్లో జరిగే పరిణామాలను గురించి, యీవార్తాసంస్థ, యిదివరలో నమ్మకమైన వార్తలనుగా అందజేసివుంది. ఇప్పుడు అరెస్టయిన వున్నతాధికారుల పేర్లు, ఇవాన్ వాసిలేవిచ్ కాపిటనోవ్, (పార్టీ మాస్కో ప్రాంతీయ సంఘ ప్రథమ కార్యదర్శి). శ్రీ జికోలాయ్‌ఖిలియోడొరోవ్ ఇగ్నటోవ్ (మాస్కో ప్రాంతం అగ్రనాయకుడు) అని యీసంస్థ బయటపెట్టింది.

సంజాయిషీగూడా అడగకుండా వీరినిద్దరినీ మార్చి 8 న ఉద్యోగం నుంచి తొలగించటం జరిగింది.

నిర్దిష్టమైన వర్గాలద్వారా యీ వార్త అందినట్లు చెర్కాంటూ ఇటలీ వార్తాసంస్థ యింకా యీ విధంగా వెల్లడించింది: "ఈఅరెస్టు ఉత్తరువులను శ్రీ క్రుష్చేవ్ స్వయంగా జారీచేశారు. ఇటీవల జరిగిన సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 21వ సమావేశంలో, పార్టీ వ్యతిరేక వర్గానికి చెందిన సభ్యులను తొలగించాలని ఒక ప్రతిపాదన జరిగింది. దీనిని బలపరచ వద్దనిచాలా మంది ప్రతినిధులకు సలహా యిచ్చినవారెవరో కనిపెట్టటానికి, శ్రీ క్రుష్చేవ్ అధికారికంగా విచారణ జరిపించారు ఈ తొలగింపులకు అనుకూలంగా వోటుచేయవద్దని చాలామంది మాస్కో ప్రతినిధులు, ముఖ్యంగా మార్షల్, జనరల్ హోదాలోగల వారికి సలహాయివ్వటం జరిగింది. దీనికి కారణం క్రుష్చేవ్‌ను వ్యతిరేకంగా కుట్రపన్నేవారు, ఆయను పదవినుంచి త్వరలోనే అధికారాన్ని గుంజుకోవచ్చునని, వారి పార్టీశాఖలు హామీలిచ్చాయి."

సోవియట్ నాయకునికి వ్యతిరేకంగా, యీ సమావేశంలో ప్రతిఘటన తెచ్చారని కాపిటనోవ్, ఇగ్నటోవ్‌లపై ఆరోపణ జరిగిందని యీ ఇటలీ సంస్థ తెలిపింది.

పారిస్, మార్చి 10: రెండు రోజులుగా బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, ఫ్రెంచి అధ్యక్షుడు డిగాలీలు జరుపుతున్న చర్చలు ఆశ్చరయ్యాయి. విధానంలోనూ, లక్ష్యాలలోనూ తమకు ఏకీభావం కుదిరినట్లు శ్రీ మాక్మిలన్ లండన్ బయలు దేరబోయేముందు చెప్పారు. ఫ్రెంచి అధ్యక్షుడు శ్రీ డిగాలీ కూడా విలేఖరులతో ఈ సంగతే చెప్పారు.

పాకిస్తానీ కాల్పులు మళ్ళీ మొదలు

ఈసారి బెంగాల్ సరిహద్దున: కొత్తరకం తూటాల ప్రయోగం

మూర్షిదాబాద్, మార్చి 10: దియూర్, కిద్దర్‌పూర్ సరిహద్దు పొడుగునా, తూర్పుపాకిస్తాన్ రక్షకదళాలు, సాయుధ దళాలుకందనాలు త్రవ్వుకొని, మూర్షిదాబాద్ జిల్లాలోని చార్ రాజానగర్ ప్రాంతంపై నేటి ఉదయం తీవ్రంగా కాల్పులు జరిపారు.

కరీంగంజ్, పాకిస్తాన్ సరిహద్దువద్ద నిన్నటాక మొన్నటే యుద్ధ విరమణ ఒప్పందపత్రిక జరిగింది. మళ్ళీ యింతలోనే యిక్కడ కాల్పులు ప్రారంభమైనాయి. వరుసగా పాకిస్తాన్ సైనికులు తూటాలు గుప్పించేసరికి గ్రామస్థులు దిద్భ్రాంతులై యిళ్ళలోకి పరుగు తీశారు. ఈ రోజంతా కాల్పులు జరుగుతునే ఉన్నాయి. ఇలతవరకు ఎవరూ మరణించినట్లు లేదు.

ఈ తూటాలు యిగ్రతులుపులనుంచి గూడా దూసుకొని పోతున్నట్లు అధికారులు తెలిపారు.

రాణీనగర్ పోలీసుశాఖాకు చెందిన యీ చార్ రాజానగర్ ప్రాంతంపై పాకిస్తాన్ సైనికులు, మార్చి 6న ఒకసారి కాల్పులు జరిపారు.

జిల్లా అధికారులు, పాకిస్తాన్ కాల్పులకు గురిఅయిన యీ ప్రాంతాన్నిచూచి, జాగ్రత్త కోసం కట్టుదిట్టాలు చేశారు.

ఇట్లా నిష్కారణంగా పాకిస్తాన్ సైనికులు కాల్పులు జరిపినందుకుగాను, మూర్షిదాబాద్ జిల్లా మేజస్ట్రేటు, పాకిస్తాన్ ఉద్యోగికి తీవ్రనిరసన తెలియజేశారు.

భారత ఎలెక్ట్రానిక్స్

ఉత్పత్తిలో జాగు: దర్యాప్తుకు సభాపతి ఉత్తర్వు

న్యూఢిల్లీ, మార్చి 10: భారత్ ఎలెక్ట్రానిక్స్ (లిమిటెడ్) కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభం కావటానికి ఎందుకు జాగు అయిందీ దర్యాప్తు జరుపవలసిందిగా అంచనాల సంఘాన్ని కోరాలని సభాపతి శ్రీ మావళంకర్ అనంతశయనం అయ్యం

గంటల పంచాంగం

విలంబనామ సం॥ ఫాల్గున శు॥ తృతీయ 1959 సం॥ మార్చి 12 గురువారం శు॥ తృతీయ 21-44 రేవతి 13-34 వర్జ్యం లేదు.

శు॥ చతుర్థి మార్చి 13 శుక్రవారం శు॥ చతుర్థి 24-14 అశ్విని 16-29 వర్జ్యం 11-59 ల 13-47 కు వర్జ్యం తా 3-19 ల 5-7 కు.

ఆంధ్రపత్రిక

ఒక్క లీకుని తీసివేయండి
మకరకళ యంత్రమును దన మనంబున కగు దా
రొత్సలకు నని సీయదువిటి
వరాయణము వరమంత్రగ వరముల కెల్లన్
(మహాభారతము)

విలంబనామ సం॥ ఫాల్గున శు॥ తృతీయ
గురువారం

కేరళ బియ్యం బేరం

ఏ వ్యవహారంలోనైనా నష్టం రాకుండా చూసుకోవలసిన బాధ్యత మామూలు వ్యాపార సంస్థలమీద ఎంత వుంటుందో అంతకంటే ఎక్కువగానే ప్రభుత్వం మీద వుంటుంది. మామూలు వ్యాపార సంస్థలలో కష్టనష్టాలన్నిటినీ ఎవరో కొందరు వ్యక్తులే భరిస్తుంటారు; ప్రజాధనమద్వినియోగానికి జవాబ్దారీ వహించవలసిన ప్రభుత్వ విషయం వేరు. ఏ కష్టనష్టాలు సంప్రాప్తమైనా వాటిని భరించవలసింది ప్రజలే.

కేరళ ప్రభుత్వం దాదాపు పదిహేడాదిన్నర క్రితం మద్రాసులోని కమిషన్ ఏజెంట్ల ద్వారా ఆంధ్రలో 25 లక్షల రూపాయలు పెట్టి ఐదువేల టన్నుల బియ్యం కొన్నది. ఆ కొనుగోలులో జరిగిన అక్రమాల మీద శాసన సభలో ప్రతిపక్ష సభ్యులు సాగించిన ఆందోళన ఫలితంగా కేరళ ప్రభుత్వం పదినెలల క్రితం ఒక న్యాయమూర్తిని నియమించి విచారణ జరిపించింది. న్యాయమూర్తి తన నివేదికలో ఈ కొనుగోలులో జరిగిన అవకతవకలన్నిటినీ బయటపెట్టారు. ప్రభుత్వం అనుసరించిన విధానం సమర్థనీయమైనది కాదనే అభిప్రాయం ప్రకటించారు. ఈ బేరంలో కేరళ ప్రభుత్వానికి లక్షరూపాయలకు పైగా నష్టం వచ్చింది. కొనుగోలులో మామూలు ధరమీద బస్తాకు రూపాయి ఎక్కువ చెల్లించవలసి వచ్చింది. దళారులు కిచ్చిన కమిషన్ వల్ల మరికొంత నష్టం వచ్చింది. ప్రభుత్వం సాగించే కొనుగోళ్లకు టెండర్లు పిలవడం రివాజు. కేరళ ప్రభుత్వం ఆ పని చేయలేదనీ, ఆ విధంగా చేసి వున్నట్లయితే టెండర్ల పోటీలో తక్కువ ధరకు బియ్యం కొనుగోలు సాధ్యపడినా పడకపోయినా ప్రభుత్వం తన పద్ధతిని సమర్థించుకోడానికి వీలుపడేది. న్యాయమూర్తి ప్రకటించిన యే ఒక్క అభిప్రాయంతోనూ కేరళ ప్రభుత్వం ఏకీభవించలేదు సరికదా, అసలు నివేదికను విడుదల చేయడానికే మొదట ఇష్టపడలేదు. ప్రతిపక్ష సభ్యులు తీవ్రమైన ఒత్తిడిచేసి, బడ్జెట్ చర్చలలో పాల్గొనడానికి నిరాకరించిన తర్వాతగాని ప్రభుత్వం నివేదికను బయటపెట్టరాదు.

నివేదికాంశాలను పూర్తిగా నిరాకరిస్తూ ప్రజల ఆహార సమస్యకు సంబంధించిన వ్యవహారంలో కాలాహరణం చేయడం తగదు కాబట్టి టెండర్ల పద్ధతి అనుసరించ లేదని ప్రభుత్వం న్యాయమూర్తివిమర్శకు చెప్పిన సమాధానం కూడా ఏమంత సవ్యంగా కనుపించదు.

బియ్యం కొనుగోలు సమయానికి రాష్ట్ర ఆహారసప్లయిల విషయంలో ఏమంత ప్రమాదకరమైన స్థితి లేదనీ, కొన్న బియ్యాన్ని మరికొన్ని నెలలకు గాని వినియోగించడం జరగలేదనీ న్యాయమూర్తి నివేదికే స్పష్టపరుస్తున్నది.

ప్రభుత్వం నిర్వహించే ఆర్థిక వ్యవహారాలలో అప్పుడప్పుడు నష్టం రాకమానదనీ, టెండర్ల పద్ధతి అనుసరించినా నష్టంవస్తే చేసే దేమిటనీ ప్రభుత్వం సాగించే ఎదురువాదనలో కూడా పటుత్వం లేదనే చెప్పవలసి వస్తున్నది.

విచారణసంఘాల నివేదికలను పాటించే అధికారంగాని, తిరస్కరించే అధికారంగాని ప్రభుత్వాలకు వున్నమాట వాస్తవమే కావచ్చు; ఇప్పుడు ఈ బియ్యం బేరంలో కేరళ రాష్ట్రానికి వాటిల్లిన నష్టంకూడా స్వల్పమే కావచ్చు.

అయినప్పటికీ కోట్లకుకోట్లు ప్రజలధనంవెచ్చించి అనేక కొనుగోళ్లను, నిర్మాణ కార్యకలాపాలను సాగిస్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నియమబద్ధమైన విధానాలను, విమర్శలకు తావివ్వని పద్ధతులను అనుసరించడం అతిప్రధానమైన విషయం.

సేవాసహకార సంఘాలు

(1 వ పేజీ తరువాయి

కాంగ్రెస్ తీర్మానంలో వాడినమాటలు ఒకేరకంగా వుండటం కొంతవరకు కారణమని రివిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు అన్నారు. ఇప్పుడువున్న వ్యవసాయక్షేత్రాలు; సమష్టి వ్యవసాయ క్షేత్రాలు; సమష్టి క్షేత్రాలు స్వవసాయకూలీ సహకార సంఘాలు వీటిని సేద్యం చేస్తున్నాయి. ఇవి సహకారసమష్టి క్షేత్రాలు కావు. అవి తర్వాత ఏర్పడతాయి. ముందు సేవాసహకారాలు, తర్వాత ఈరకం సేద్య సహకారాలు ఏర్పాటు అవుతాయి అన్నారు.

శ్రీ జి. సి. కొండయ్య: నాగపూర్ తీర్మానం 1959 డో జరిగింది. ప్రభుత్వం 1955 లో అధికారంలోకి వచ్చింది. కాబట్టి ఈ 1959 తీర్మానాన్ని, 1955 ప్రభుత్వం అమలు జరపవచ్చా? ఆఅధికారంవీరికివున్నదా?

ముఖ్యమంత్రి: ప్రభుత్వంలోవున్నమాకు, మా బాధ్యతలు ఏమిటో తెలుసు. నియోజక వర్గాలలో జనం ఏమి అనుకుంటున్నదీగూడా మాకు తెలుసు.

ఈ రకంచర్చ ప్రారంభం అయ్యేముందు సహకారశాఖామంత్రి రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్నిసహకార వ్యవసాయ క్షేత్రాలలో పనిజరుగుతున్నది వివరించారు. ఆయన ఇల్లా చెప్పారు: 1958-59 లోను, అంతకు ముందు సంవత్సరాలలోను రాష్ట్రంలో 15 సమష్టి వ్యవసాయ క్షేత్రాలు, వ్యవసాయ అధినివేశాలు ఏర్పాటు చేయబడినాయి. ఇందులో ఏడు పరంగుల జిల్లాలో దూదేకులపల్లిలో ఏర్పాటు వుంది. ముందుసంవత్సరంలో ఇంకో 12 ఇటువంటి కార్యక్రమాలను అమలు జరపబోతున్నారు. వ్యవసాయ అధినివేశాలలో పనిచేస్తున్నవారికి, ఒక్కొక్కరికి, ఎడ్లను కొనుక్కునేందుకు రు 250 లు చొప్పున ఇస్తున్నాము. ఇది అందుకు సరిపోనిమాట వాస్తవమే. ఈ సహాయాన్ని పంచడాన్నిగురించి ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈ వ్యవసాయ క్షేత్రాలలో పనిచేస్తున్నవాళ్ళకు పనిముట్లు, ఎరువులు మెదలైనవి కొనుక్కోడానికి గూడా సహాయం చేయాల్సిన అనుకుంటున్నాము. ఈ భూములను పదును చెయ్యడానికి, ఇంకా ఇతర కామాలన్ని నడిపించడానికి అవుతున్న ఖర్చులలో సగం ఖర్చులు కేంద్రప్రభుత్వం భరిస్తోంది. ఎరువులకోసం, పనిముట్లకోసం రైతులకు అప్పులు ఇచ్చేందుకుగూడా కేంద్రంసహాయంచెస్తోంది."

శ్రీ ప్రకాశ కోటయ్య ఈ వ్యవసాయ క్షేత్రాలలో జరుగుతున్న పనిని బట్టి, ముందుముందు ఏర్పాటుచేయదలచుకున్న సేద్యపు సహకారసంఘాలు బాగా పనిచేస్తాయన్న ధైర్యం ప్రభుత్వానికి కల్గుతోందా?

మంత్రి: ఆ! కల్గుతోంది:

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ: అయితే ఈ సమష్టి క్షేత్రాలను ఎట్లా ఏర్పాటు చేద్దామనుకుంటున్నారు?

మంత్రి: తాలూకాకు ఒక సమష్టి క్షేత్రం చొప్పునసైనా ఏర్పాటుచేద్దామనుకుంటున్నాము. ప్రతి బ్లాక్ ప్రాంతానికి ఒకటి చొప్పున సాధ్యం కాకపోవచ్చు.

హైదరాబాదు, మార్చి 11: శ్రీ వి. చంద్రశేఖర్ ఐ. ఎ. ఎస్. జనాభా లెక్కల కమిషనర్‌గా ఛార్జీ తీసుకున్నారు. వారి కార్యాలయం తాత్కాలికంగా సచివాలయంలో 52 నంబరుగదిలో ఏర్పాటు చేశారు.

నవభారత నిర్మాణానికి గట్టి పునాదులు పడ్డాయి

అనతికాలంలోనే మన స్వప్నం ఫలిస్తుందని నెహ్రూ ఉద్ఘాటన

బొంబాయి, మార్చి 10: తాము ఊహించిన, కలలు గన్నరూపంలో నవభారత్ అనతికాలంలోనే సాక్షాత్కరించనున్నదని ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అన్నారు.

ఇది ఊహాలోకంలో విహరిస్తూనో, పగటికలలు కంటూనో అంటున్నమాటకాదనీ, నవభారత్ నిర్మాణానికి మంచి దిట్టమైన పునాదులు నిజంగా పడినవన్న సంగతి తెలిసి, అందుమీదట కలిగిన ఆశాభావంతో చెబుతున్నమాట అనీ ఆయన అన్నారు. ఈ పునాదులు ఎంత దిట్టంగా లోతుగా పడినవో పరీక్షిస్తే ఎవరికైనా తెలుస్తుందన్నారు.

ప్రధానమంత్రి ఇవ్వాళ ఇక్కడికి ఇరవై మైళ్ళలోగల పాలేలో 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ'కి శంకుస్థాపన చేశారు. రెండవ ప్రణాళికాకాలంలో భారతప్రభుత్వం నెలకొల్పి సంకల్పించిన నాలుగు ఉన్నతస్థాయి టెక్నాలజీ సంస్థలలో ఇది రెండవది. సమితి సంస్కృతీ సంఘంద్వారా సోవియట్ యూనియన్ చేస్తున్న సహాయంతో ఈ సంస్థ నెలకొల్పబడుతోంది. ఇందులో 1500 మంది అండర్ గ్రాడ్యుయేట్లకూ, 1500 మంది పోస్టుగ్రాడ్యుయేట్లకూ, పరిశోధనలు జరిపేవారికి బోధనావకాశాలు వుంటాయి.

మనదేశం చూడవచ్చిన సోవియట్ యూనియన్ ప్రభుత్వ ప్రతినిధులు కూడా ఈ శంకుస్థాపనోత్సవానికి హాజరైనారు.

అంతర్జాతీయ సహకారానికి చిహ్నం

శాస్త్రపరిశోధన, సంస్కృతి వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ స్వాగతం చెబుతూ, ఈ సంస్థ అంతర్జాతీయ సహకారానికి నిజమైన చిహ్నం అన్నారు. దీనిని నెలకొల్పటానికి తోడ్పడుతున్నందుకు సమితి సంస్కృతీ సంఘానికీ, సోవియట్ యూనియన్‌కూ కృతజ్ఞత వెల్లడించారు. సోవియట్ యూనియన్ 80 లక్షల రూపాయలు విలువచేసే సాధన సామగ్రిని సమకూర్చిందనీ, ఇంకా చాలా సాధన సామగ్రి ఆదేశం నుంచి రానున్నదనీ చెప్పారు.

రెండవ ప్రణాళికాకాలం ముగిసే నాటికి దేశంలో ఇంజనీరింగు కాలేజీల సంఖ్య 70 అవుతుందనీ, అప్పుడు సాలీనా 18000 మంది విద్యార్థులకు ప్రవేశం లభిస్తుందని ఆశిస్తున్నట్లు శ్రీ కబీర్ చెప్పారు.

ఈ సంస్థకు వలసిన భవంతుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 4 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తుందని కూడా ఆయన అన్నారు.

ప్రధాని ప్రసంగం

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ శంకుస్థాపనచేసిన పిమ్మట ఇట్లా ప్రసంగించారు. మేము కలలుగన్న రూపంలో నవభారత్ అనతికాలంలోనే సాక్షాత్కరించబోతోంది. కోటానుకోట్ల ప్రజలు ఈ నిర్మాణంలో తెలిసిగానీ, తెలియకుండాగానీ పాల్గొంటున్నారు. నవభారత్ గురించి మేము రూపకల్పనలు చేసుకొన్నాము. ఇప్పుడు ఆ రూపం సాక్షాత్కరించబోతున్నదని చెప్పసాహసిస్తున్నాను. అనతికాలం అంటే నా వుద్దేశం కొద్ది సంవత్సరాలు. నవభారత్ నిర్మాణానికి మంచి దిట్టమైన పునాదులు పడ్డాయి. ఎంతదిట్టంగా, లోతుగా పడ్డాయో పరీక్షిస్తే ఎవరికైనా తెలుస్తుంది. ప్రగతికి ఇది నిజమైన నిదర్శనం.

మేము వూహించిన, కలలుగన్న రూపంలో నవభారత్ సాక్షాత్కరించబోతోంది అని అన్నానంటే, కేవలం పగటికలలు కంటున్నానని అనుకోరాదు. నామాట పేరాసగా కనిపించవచ్చు. పేరాస పెట్టుకోరాదా? పేరాస లేకపోతే జవంతో పనిచేయం. పేరాస, జవం వుంటేనే జవంగల జీవితాలు, జవంగల పనులు సాధ్యమవుతాయి.

పిమ్మట శ్రీ నెహ్రూ ఈ సంస్థ స్థాపన, దీనికి సోవియట్ రష్యా సహాయం గురించి ప్రస్తావిస్తూ అంతర్జాతీయ సహకారంతో ఇటువంటివి జరగటం చాలా మంచిదన్నారు. సోవియట్ రష్యా పైనున్న, టెక్నాలజీలలో ఎంతో అభివృద్ధి సాధించిందనీ, ఆదేశం సహాయం మనకు లభించటం మన భాగ్యమనీ అన్నారు. మన దేశాభివృద్ధికి టెక్నికల్ పరిజ్ఞానం చాలా అవసరమనీ, నవయువతీ యువకులకు ఆపరిజ్ఞానం అందుబాటులో వుండేటట్లు చేయటానికి ఎంతో కృషి జరుగుతోందనీ అన్నారు. మనకు కావలసిన యంత్రాలన్నిటినీ మన దేశంలోనే తయారు చేసుకోగలగాలనీ, ఇటువంటి సంస్థలు అందుకు దోహదమవుతాయనీ అన్నారు.

సభలు-సమావేశాలు

హరిజన, గిరిజన, విముక్త, జనుకు బడినజాతులసభ నల్లగొండలో ఈనెల 15 న జరుగుతుంది.

భారతీయుల దుకాణాలపై దాడి

అఫ్రికన్ల చర్య: 60 మంది అరెస్టు

బ్లాంటైర్, మార్చి 9: ఇక్కడికి సమీపంలోమ్లాంజేప్రాంతంలోని లుజేరి తేయాకు తోటలపైకి వస్తున్న 300 మంది ఆఫ్రికావారిని అటకాయించటం కోసం, సైన్యాలు తరలిపోయాయి. ఈ సంఘటనకు సంబంధించిన యితర వివరాలుమాత్రం యింకా తెలియరాలేదు.

అదే జిల్లాలో లింబూలీ అనేచోట, భారతీయుల దుకాణాలను కొల్లగొట్టిన 60 మంది ఆఫ్రికావారిని పోలీసులు అరెస్టు చేశారు. దుకాణదారులు నిన్న వీటిని ఖాళీ చేశారు.

న్యాసాలాండ్‌లోని దక్షిణ రాష్ట్రంలో యితర త్రాయింకా ఎలాంటి సంఘటనలుగానీ జరిగినట్లు లేదు. అయితే మధ్యరాష్ట్రంనుంచి మాత్రం, గృహదహనవార్తలు, ప్రజలను చెదరగొడుతున్నారన్న వార్తలు వస్తున్నాయి.

ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్ సభ్యుల అరెస్టు

లుసాకా (ఉత్తర రొడీషియా), మార్చి 9: ఉత్తర రొడీషియాలో వినిలుంగా వద్ద ప్రభుత్వోద్యోగులు, ఆఫ్రికావారిమధ్య జరిగినసంఘర్షణ పురస్కరించుకొని, పోలీసులు, ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్ సభ్యులను అరెస్టు చేశారు.

విచారణ జరపటంకోసం వీరిని ఖైదులో పెట్టినట్లు, అధికారపూర్వకంగా, నేడొక ప్రకటన జరిగింది.

ఉత్తర రొడీషియాలో కలకలము బయలుదేరిందనటానికి, యీ సంఘటనతొలి నిదర్శనమని, రొడీషియా సమాఖ్యలో ఒకరు చెప్పారు.

వినిలుంగా, ఉత్తర రొడీషియాలో వాయవ్యంగా అంగోలా, బెల్జియన్ కాంగో సరిహద్దులవద్ద ఉంది.

డీసెల్‌నూనెపన్ను రైతులకు రాయితీ

(1 వ పేజీ తరువాయి

జేశారు. "దేశం అభివృద్ధి చెందాలంటే ఈ లోటుభర్తీ ద్రవ్యవిధానాన్ని కొంతవరకైనా అనుసరించక తప్పదు. ఇందువల్ల ద్రవ్యోల్బణం కల్గుతుందంటారా, అది కలే అంత దూరం పోకుండా, ఈ పని చేసుకుంటూ వుండాలని నేను అంటాను. దేశంలో ఆహారధాన్యాల ధరలు పెరగడానికి, ఈ లోటుదారీ ద్రవ్య విధానానికి ఏమీ సంబంధంలేదు. పంటలు సరిగ్గా పండకపోవడం వల్ల, ధరలు పెరిగాయి" అన్నారు.

శ్రీ దేశాయ్ ఇంకా ఈలా అన్నారు: అయినా ఇప్పుడు ఈ లోటు ద్రవ్యపు పద్ధతిని చాలావరకు సంక్షేపించుకుంటూనే వున్నాము. 1957-58 లో 460 కోట్ల రూపాయలువేస్తే, 1958-59 లో 245 కోట్లే వేశాము. వచ్చే సంవత్సరం ఇది ఇంకా తగ్గుతుంది. అప్పుడు 222 కోట్లు మాత్రమే వేస్తాము. అంతేగాక సాధ్యమైతే ఈ మొత్తాన్ని ఇంకా తగ్గించాలనిగూడా యోచిస్తున్నాము.

"మీరు ఏమన్నా అనండి, దేశం అభివృద్ధి చెందుతూ వున్నప్పుడు ద్రవ్యోల్బణం బాధలు తప్పవు. అట్లా అయినా, ఒక్క ఆహారధాన్యాల ధరలు తప్ప, తక్కిన అన్ని వస్తువుల ధరలు సమంగా వున్నాయి.

విదేశాల్లో అప్పులు

"పోతే భారతదేశం తన అభివృద్ధికోసం విదేశాలమీద అధికంగా ఆధారపడుతోందని, అప్పులను వూరికే పెంచేస్తోందని విమర్శ చేస్తున్నారు. ప్రపంచంలో పెనకబడివున్న ఏ దేశంకానీ, విదేశాల సహాయం అంటూ లేకుండా పైకివచ్చిన జాడ కన్పించదు. తన స్వంత డబ్బుతో పైకిరావడం ఇటువంటి దేశాలకు సాధ్యం కానిపని. అందువల్ల తాను చేసుకో గల్గినంతవరకు తాను చేసుకుంటూ, పరితులు లేకుండా సహాయం వచ్చే ఎత్తువుంటే, ఆ సహాయాన్ని గూడా, ఇటువంటిదేశం పుచ్చుకుంటూ వుండవలసింది.

రక్షణఖర్చుల తగ్గింపు సాధ్యంకాదు

"రక్షణఖర్చులు తగ్గించాలని కొందరు వాదించారు. వాటిని ఎంతవరకు తగ్గించడం సాధ్యమో, అంతవరకు తగ్గించాము. ఇంకా తగ్గించడము సాధ్యంకాదు. పొరశాఖల ఖర్చులను గురించి గూడా కొంత విమర్శ వచ్చింది. ఈ ఖర్చులు పెరగలేదని అనను. పెరిగాయి. 1955-56, 1959-60 ల మధ్య 278 కోట్లు పెరిగాయి. అయితే ఈ మొత్తం అంతా పరిపాలనకోసం అని మాత్రమే పెరిగిందనుకోగూడదు. ఇందులో 133 కోట్లదాకా నిర్మాణపు ఖర్చులు వున్నాయి. అదీకాక ఈ ఖర్చులు తగ్గించుకోడానికి యమ ప్రయత్నం చేస్తున్నాము. ప్రస్తుతం ఆర్థికశాఖలో ఖర్చుల తగ్గింపునుగూర్చి పరిశీలన జరుగుతోంది. ఇది పూర్తి అయినతర్వాత తక్కిన శాఖల ఖర్చుల సంగతి ఎత్తుకుంటాము."

'లోటుభర్తీ ద్రవ్యవిధానం మితిమీరితే అధోగతే'

లోక్‌సభలో కృపలానీ హెచ్చరిక: కొత్తపన్నులపై సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 10: రెండో ప్రణాళిక కాలంలో లోటు భర్తీ ద్రవ్య విధానాన్ని అనుసరించి వేదామని పెట్టుకొన్న 1200 కోట్లు రూపాయలు పెట్టుదాటిపోయే ఎత్తు కన్పిస్తోందని, అది అట్లాజరిగితే దేశం నానాబాధలు పడవలసి వస్తుందని నేడు లోక్‌సభలో బడ్జెట్టుపై చర్చలో మాట్లాడుతూ ప్రజాసోషలిస్టు నాయకుడు ఆచార్య కృపలానీ హెచ్చరించారు.

"ఈ రకం ద్రవ్యవిధానం ఇంకా పెంపుచేస్తే చిన్న తరహాలవాళ్ళు, మధ్య తరగతుల ప్రజలు బాగా బాధలు పొందవలసి వస్తుంది. ఇప్పుడే వీరి బాధలు వర్ణనాతీతంగా వున్నాయి. భవిష్య జాతీయోద్యమంలోనూ వర్తమానంలో జనం త్యాగాలు చెయ్యవలసినమాట నిజమేకాని ఈ రకమైన ఆయతి ప్రత్యాయబుద్ధి పేటుతేగితే ప్రజలలో వైరాగ్యం అధికమై మనం కట్టుకుంటున్న ఆశాసౌధాలన్నీ కూలిపోయే భయంగూడా ఇందులో వుంది" అని ఆయన అన్నారు.

నేటి చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ వాదులు గూడా ఇదేరకంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఆర్థికమంత్రి వేసిన కొత్తపన్నుల్లో, ఖండసారిమీద పన్ను, డీసెల్‌నూనె మీద పన్నును సభ్యులు తీవ్రంగా విమర్శించారు. రోడ్డు రవాణాను దెబ్బతీయడానికి డీసెల్‌నూనె మీద పన్ను విధిస్తున్నారని వాదించారు.

నేటి ఈ చర్చలో ఆచార్య కృపలానీనీ, శ్రీ డి. సి. శర్మ, శ్రీ హెచ్. సి. దాసప్ప, శ్రీ పి. టి. పున్నూస్, శ్రీ భావన్‌జీ భీంజీ, శ్రీ పి. ఆర్. పటేల్, శ్రీ ప్రభా నారాయణ్ సింగ్, రాణీ మంజులాదేవి, శ్రీ ఎన్. ఎన్. దాస్, శ్రీ పి. జే. దేవ్, శ్రీ హుబార్ హైస్వీతో, శ్రీ రూప్ నారాయణ్, పండిత బ్రజ్ నారాయణ్ బ్రజేర్, శ్రీ హెచ్. సి. మథుర ప్రభృతులు పాల్గొన్నారు. శ్రీ భావన్‌జీ భీంజీ లోటు దారీ ద్రవ్య విధానాన్నిగూర్చి హెచ్చరికలు చేశారు. దీన్ని హద్దులో వుంచకపోతే, దెబ్బతప్పదన్నారు. రాణీ మంజులాదేవి, శ్రీ పి.ఆర్.పటేల్ ఎక్సైజుపన్నుల హెచ్చింపును విమర్శించారు. డీసెల్‌నూనె మీద పన్నును హెచ్చించనందు వల్ల రైతాంగానికి దెబ్బతగులుతుందని, అధికోత్పత్తికి ప్రతిబంధకం ఏర్పడుతుందని వీరు వాదించారు. రాణీ మంజులాదేవి మోటారు టైర్ల మీద పన్నును గూడా తీసివేయవలసిందిగా కోరారు.

ఆచార్య కృపలానీ ఈలా ప్రసంగించారు: ప్రణాళికలను అమలు జరపడంకోసం అని ఇప్పటికి 7 సంవత్సరాలు ఒకటే పన్నులు వేసి డబ్బు వసూలు చేస్తున్నారు. కాని ఇట్లా ప్రోగుచేసుకుంటున్న అదాయం సద్వినియోగం అవుతున్నజాడ ఎక్కడా కన్పించడంలేదు. ప్రణాళికలలో వేసుకున్న కార్యక్రమాలు వేసుకున్నట్లు జరగడంలేదు. ఉక్కు కర్మాగారాల విషయంలో అంచనాలసంఘం ఎన్నో విమర్శలు చేసింది. పని చాలా అసహ్యంగా జరిగినట్లు ఆ సంఘం నివేదికలు చెబుతున్నాయి. కాబట్టి ఈ సంగతి ఏమిటో తేల్చడానికి పార్లమెంటు సభ్యులలో ఒక సంఘాన్ని వేసి విచారణ జరిపించాలి.

"లోటుదారీ ద్రవ్య విధానాన్ని మితిమీరి అనుసరిస్తూ వున్నందువల్ల చాలా ఇబ్బందులు కల్గుతున్నాయి. పన్నుకొరుజనం మాడిపోతున్నారు. అసలు దేశంలో విశ్వాసం అనేది లోపించి పోతుంది. శ్రద్ధగూడా లోపించిపోతోంది. యుపజనం వంక చూస్తే ఇది తేలిపోతుంది. వాళ్లలో అశాంతి పెరుగుతోంది. హద్దులుమీరి నడుస్తున్నారు. అంటే వాళ్ళకి మనం ఏమో జరగబెట్టామన్న నమ్మకం లేకుండా పోతోందని అర్థం. అందుచేతనే వారిలో మనం అంటే అవహేళనంగాగూడా వుంది. యీ అవహేళన భావం వారిలోంచి పోయేట్లుచూడాలి. లేకపోతే, మనం చేస్తున్న ప్రయత్నాలన్నీ వ్యర్థం అయిపోతాయి. వృథా అయిపోతాయి. అయితే వాళ్ళల్లోతిరిగి విశ్వాసం పాదుకొల్పడం ఎట్లా? మాటలు కొట్టిపోస్తూవుంటే, అదిరాదు, చేతలు కావాలి. పరాయణ బుద్ధితో ఏమి పనిచేసినా, అది విశ్వాసాన్ని కల్గిస్తుంది.

"ఆర్థిక మంత్రి ఇన్ని పన్నులు వేస్తున్నాడనీ నేను అయన్ను నిందించను; మెచ్చుకోనుగూడా మెచ్చుకోను. నాకు ఆయన మీద సానుభూతి కల్గుతూ వుంటుంది. పన్నులు వెయ్యడం ప్రభుత్వ ధర్మం. లోటుదారీ ద్రవ్య విధానాన్నిగూడా ప్రభుత్వం అనుసరించవచ్చు. ప్రజల మంచికోసం, దేశం అభివృద్ధికోసం, ఈ పనులు చేయక తప్పదు. అయితే ఈ రెండు పనులకుగాక, ఈ సిబ్బందివినియోగం అవుతున్నప్పుడు, ఈ పన్నులు, ఈ ద్రవ్యాలు సమాజశ్రేయాన్ని నాశనంచేసే శక్తులుగా తయారైపోతాయి. ఇప్పుడు దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం మొదలైన అపచారాలు ఎన్నో కన్పిస్తున్నాయి. పన్నుత్పత్తి అధికం అయితే నేగాని, ద్రవ్యోల్బణ దుష్ఫలితాలు తొలగవు. 1957 నుంచి ఈ పన్నుత్పత్తి "నానాటికి తీసికట్టు నాగంభట్టు"గా సాగుతోంది.

"ప్రభుత్వం ఖర్చులవంక చూస్తే, అవి నానాటికి పెరిగిపోతున్నాయి. ఖర్చులో పెరిగాయిగదా అని పరిపాలనలో సామర్థ్యం హెచ్చిందాఅంటే, అది ఎక్కడా కన్పించదు. ఉద్యోగస్తులు మాత్రం వూరికే పెరిగిపోతున్నారు. పనిమాత్రం పెరగడంలేదు.

ఇప్పుడు ఆర్థికమంత్రి వేస్తున్న పన్నులు, కాంగ్రెస్‌వారికి చాలా తేలిగ్గా కన్పించవచ్చు. కాని జరిగిన 10 11 సంవత్సరాలుగా వేసివచ్చిన పన్నులసంగతి మరిచిపోయి ఈ ఒక్క పన్నులనే సెమరవెయ్యకూడదు. ఆ పన్నులనుగూర్చి గూడా రోమంథం చెయ్యాలి. అప్పుడు వీటిభారం ఏమిటో తెలుస్తుంది. దేశంలో మనుష్యులు ఒంటెలవంటి వాళ్ళు. వాళ్లకు గూడా ఒకప్పుడు ఈ బరువు భారం అయిపోతుంది. ఆభారం ఒకస్థాయికి వచ్చిన తర్వాత, ఇంకోగడ్డి పరకను అట్టా వేసినా, నడుం విరిగిపోతుంది. ఆపరిస్థితి గనుక దేశంలో ఏర్పడితే, ఏమౌతుందో ప్రభుత్వం ఆలోచించుకోవాలి. నేను ఆలోచనచేశాను గనుకనే "రక్షస్మాత; జాగ్రత, జాగ్రత్త" అని హెచ్చరిస్తున్నాను"

మధ్యాహ్నం సినిమా ఆటలు

రాజ్యసభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, మార్చి 10: సినిమాలు మధ్యాహ్నం పూటఆటలు వేస్తున్నందున విద్యార్థులు క్లాసులు ఎగగొట్టి సినిమాలకు వెడుతున్నట్లు ఒక ఫిర్యాదు వచ్చిందనీ, ఈ విషయమై ఢిల్లీ ప్రభుత్వం పరిశీలన జరుపుతోందనీ సమాచార శాఖ మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జి. రాజగోపాల్ ఇవ్వాళ రాజ్యసభలో శ్రీ దేవకీనందనారాయణ ప్రశ్నకు ప్రత్యుత్తరంగా చెప్పారు.

మధ్యాహ్నం పూట తక్కువ రేటు ఒక్క విద్యార్థులకే కాక, ఇతరులకు కూడా వుంటున్నవనీ, ఈ తక్కువ రేటు ఆటలకు వెళ్ళే విద్యార్థులు ఎంతమందో తెలిపే వివరాలు లేవనీ, విద్యార్థులు బడులు, కాలేజీలకు వెళ్లకపోవటం ఇతర కారణాలవల్ల కూడా కావచ్చునని శ్రీ రాజగోపాలన్ అన్నారు.

అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్, క్లాసులో పని ఉత్సాహకరంగా లేకపోతే వాళ్ళు (విద్యార్థులు) సినిమాలకు పోతారని ఛలోక్తిగా అన్నారు.

ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘం

బ్రిస్‌బేన్, మార్చి 10: ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘం సమావేశంలో నేడు సోవియట్ రష్యా, ఉత్తరకొరియాకూ, ఉత్తరవియ్నాంకూ ఈ సంఘంలో సభ్యత్వం ఇవ్వాలని ప్రతిపాదించింది.

ఈ ప్రతిపాదనను దక్షిణకొరియా, దక్షిణ వియ్నాం, ఫిలిప్పీన్స్, చాంగ్ కాయ్ షేక్ చైనా ప్రతినిధులు ప్రతిఘటించారు.

రయోడిజెనిరో, మార్చి 11: బ్రెజిలియన్ విమానం ఒకటి కొండప్రాంతంలో కూలింది. అందులోవున్న 28 మంది ప్రయాణికులు మరణించారు.

ప్రభుత్వ రంగం విస్తరణకు కాంగ్రెస్‌వారిలోనే ప్రాతికూల్యం

పార్లమెంటరీపార్టీలో ఘర్షణ: కొత్తపన్నులు ఉద్యోగులకుదెబ్బఅని ఫిరోజ్‌గాంధీ విమర్శ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 10: కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నేడు సభ్యులు మొరార్జీ బడ్జెట్టును, ఆయన వేసిన పన్నులను, ఆఖరికి ప్రభుత్వ రంగం పరిశ్రమలను గట్టిగా విమర్శించారు.

ఆర్థిక మంత్రికి, పార్టీ సభ్యులకు నేటి ఉదయం జరిగిన ఈ సమావేశంలో ఒక చిన్న యుద్ధం నడిచినంత పని అయింది.

శ్రీ మొరార్జీ అనే సభ్యుడు ప్రభుత్వ రంగం పరిశ్రమలను గూర్చి, ముఖ్యంగా ఉక్కు కర్మాగారాలను గురించి వ్యతిరేకంగా మాట్లాడ్డమే కాక, పోట్లాటలో పడగ విప్పిఆడారు.

ఈ పరిశ్రమలను విమర్శించడానికిగాను ఆయన అంచనాల సంఘం నివేదికలను, ఆడిట్ నివేదికలను ఉపయోగించుకొని, ఆ నివేదికలలో పీటి నిగూర్చి వున్న అన్ని విమర్శలను, తన వాదానికి ఇక్కడ ఉపయుక్తంగా వినియోగించుకున్నారు.

రానురాను ప్రభుత్వ రంగం వ్యవహారం అంతా కాంగ్రెస్‌లో పరమ అయోమయంగా తయారవుతోంది. ఈ రంగాన్ని విస్తరించాలని కాంగ్రెస్ సభలు చేసి తీర్మానాలు చేస్తూ వుంటుంది. విధాన ప్రకటనలలో పేర్కొంటూ వుంటుంది. కాని ఆ కాంగ్రెసుకు చెందిన సభ్యులే ఖాతాల పరిశీలన సంఘాల్లోను, అంచనాల సంఘాల్లోనుచేరి, ఈ పరిశ్రమలను, ఈ విధానాలను విమర్శిస్తూ వుంటారు. పైకి కాంగ్రెసుగూడా యీ ప్రభు

డా. జయకర్ మరణం

ప్రముఖ విద్వాంసుడు, రాజనీతివేత్త

బొంబాయి, మార్చి 10: ప్రముఖ విద్వాంసుడు, రాజనీతివేత్త డాక్టర్ ఎం. ఆర్. జయకర్ ఈ రాత్రి మరణించారు. వీరికి 86 ఏండ్లు. కొంత కాలంనుంచి అస్వస్థులుగా వున్నారు.

డాక్టర్ జయకర్ మృతిసమాచారం తెలియటంతోటే ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశతో కలిసి జయకర్ ఇంటికివెళ్ళి, వారి కుటుంబాన్ని పరామర్శించారు.

డాక్టర్ జయకర్ మృతితో దేశం ఒక ప్రముఖవ్యక్తినీ, గొప్పవిద్వాంసుణ్ని, విద్యావేత్తనీ కోల్పోయిందనీ, తాను ఒక ఆప్తమిత్రుని కోల్పోయారనీ బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చావన్ ఒక ప్రకటన చేశారు.

జీవిత విశేషాలు

డాక్టర్ జయకర్ బొంబాయి విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేశారు. బారిస్టర్ పట్టం పొంది బొంబాయి హైకోర్టులో వృత్తికొనసాగించారు. 1916 లో రాజకీయాలలో ప్రవేశించారు. 1928 లో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడుగా ఎన్నికైనారు. ఆ కౌన్సిలులో స్వరాజ్ పార్టీ నాయకుడుగా ప్రతిపక్షనాయకుడుగావున్నారు. 1925 కాంగ్రెస్ మహాసభ అనంతరం ఆ కౌన్సిల్ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

1926 లో కేంద్రశాసనసభకు బొంబాయినగరంనుంచి ఎన్నుకోబడినారు. 1930 వరకూ అందులో సభ్యుడుగా వున్నారు. ఆ సభలో 1927 నుంచి 30 వరకూ నేషనలిస్టుపార్టీ ఉపనాయకుడుగా ప్రతిపక్షనాయకుడుగా వున్నారు.

లండన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు డాక్టర్ జయకర్ కూడా ప్రతినిధిగా వెళ్ళారు. ఆ దరిమిలాను ఆయన ఫెడరల్ విధాన సంఘం సభ్యుడు అయినారు. 1937 అక్టోబరులో భారత ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి అయారు. 1939 లో ప్రీవీ కౌన్సిల్ న్యాయవ్యవహారాల సంఘం సభ్యుడుగా నియుక్తులైనారు. 1943 లో ఆ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

1946 లో రాజ్యాంగ పరిషత్తు సభ్యులు ఎన్నిక అయారు కానీ [illegible] రాతమా ఇచ్చారు.

[illegible] మంచి 56 వరకూ పూనా [illegible] — ఉపాధ్యక్షుడుగా [illegible]

[illegible] జయకర్ రాజకీయాలలో మితవాది. సర్ తేజ్ బహదూర్ [illegible] కలిసి పనిచేశారు. స్వాతంత్ర్య కాంగ్రెస్ పోరాటాలు జరుగుతున్నప్పుడు, ఏ రాజ్యాంగ సంస్కరణలు వచ్చినా ఈ ఇరువురూ [illegible] అభిప్రాయాలను ప్రకటించేవారు.

శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు విజ్ఞప్తి

తెనాలి, మార్చి 7: మేనెలలో జరిగే శ్రీ మంత్రిప్రగడ వెంకటరాజు సన్మానం సందర్భంలో విరివిగా విరాళాలు ఇవ్వవలసినదిగా ప్రజలకు శాసనమండలి సభ్యుడు శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు విజ్ఞప్తి చేస్తున్నారు.

న్యూయార్క్ దూది

మే వాయిదా ధరలు

న్యూయార్కు, మార్చి 10: న్యూయార్కు కాటన్ మార్కెట్ ధరలు నేడీవిధంగా ఉన్నవి.

నేటి ప్రారంభ ధర	35.39
ముగింపు ధర	35.40

పంచాయతీలకు ఆర్థిక సహాయసంస్థ

కోటి రూపాయల పెట్టుబడితో ఏర్పాటుచేయాలని సంకల్పం

స్థానికసంస్థల పరిపాలనపై విమర్శలకు మంత్రి జవాబు: పద్దుకు శాసనసభ ఆమోదం

హైదరాబాదు, మార్చి 10: అభివృద్ధిపథకాలను చేబట్టి అమలుజరపటానికై అవసరమైన ధనం అప్పు ఇచ్చి గ్రామ పంచాయతీలకు తోడ్పడడానికై కోటిరూపాయలు పెట్టుబడిగల ఆర్థిక సహాయసంస్థ నొకదానిని ఏర్పాటుచేయాలని ప్రభుత్వం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఈ సంస్థను సహకార సంఘాలచట్టంక్రింద రిజిస్టరు చేయడానికి వీలుంటుందని తెలిసింది.

స్థానిక పాలన మంత్రి శ్రీ సంజీవయ్య స్థానికపాలన పద్దుపై జరిగిన చర్చకు బదులు చెపుతూ "హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలను, బారీ కౌసులు తప్ప, కంటోన్‌మెంటు సంతా కలిపి ఒక బృహత్తరమైన నగరాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదనీ, ఇల్లాంటి విలీనీకరణకు వ్యతిరేకులుగా వున్న కొందరు సికింద్రాబాదు నగరపాలకులు, ఇతరులు తమ అభిప్రాయాలు మార్చుకొని ఈ ఆశయసిద్ధికి తోడ్పడగలరని ఆశిస్తున్నామని చెప్పారు.

కంటోన్‌మెంటు ప్రాంతాల విలీనీకరణ గురించి భారతప్రభుత్వ రక్షణ మంత్రిత్వానికి వ్రాసినట్లు, వారు అంగీకరిస్తారని ఆశిస్తున్నామని కూడా శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

మంత్రి సమాధానం ఇచ్చిన తరువాత ఆయన కోరినప్రకారం స్థానిక పరిపాలనం పద్దుక్రింద రు 69,93,600 లను సభవారు మంజూరు చేశారు.

మంత్రి సమాధానం ఇస్తున్నప్పుడు సభలో కొంత ఉద్రిక్త వాతావరణం కలిగింది. ఉద్రిక్తతను ప్రదర్శించవద్దని ముఖ్యమంత్రి సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ సలహాను తమ సహచరుడైన మంత్రికే ఇవ్వాలని ప్రతిపక్షం నాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డి సూచించారు.

ఒకరు ప్రసంగిస్తున్నప్పుడు మరొకరు ఆటంకపరుస్తూ మాట్లాడియత్నించకూడదని సభాపతి శ్రీ కాశీశ్వరరావు అన్నారు.

స్థానికసంస్థల సమన్వయకృషి

చర్చకు సమాధానంలో మంత్రి ఇంకా ఇల్లా చెప్పారు: "ఆంధ్ర తెలంగాణాల స్థానికసంస్థల సమన్వయ బిల్లులు తయారైనాయి. త్వరలో ప్రజాభిప్రాయ సేకరణకు విడుదల చేస్తాం. తెలంగాణా ప్రాంతీయ సంఘంకూడా వాటిని పరిశీలించవలసి వుంటుంది."

"హైదరాబాదు, సికింద్రాబాదు నగరాల్లోను, ఇతర ప్రాంతాలలోను మురుగుకాలవల పథకాలను, మురుగు పేటలను శుభ్రపరచే పథకాలను అమలుచేయడానికి ప్రభుత్వం సహాయం చేస్తున్నది. ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతంలో మంచినీటి సరఫరా కోసము విశాఖపట్నంలో పాకర్యాలు హెచ్చుకలిగించడానికీ, అవసర సహాయం చేస్తాం. వరంగల్లులో మంచినీటి పథకంకోసం 28 లక్షల రూపాయల పథకమును మంజూరు చేశాం. 1958-59 లో రెండులక్షలుకూడ ఇందుకు ఇచ్చాం."

"1951 జనాభా లెఖల ప్రకారం హరిజనులకు స్థానాలను ప్రత్యేకించారు. వారి జనాభా ప్రకారం తగినన్ని స్థానాలు ఎక్కడైనా లభించకపోతే తగు చర్య తీసుకుంటాం. అన్ని పంచాయతీలలోను రహస్య పద్ధతిని ఎన్నికలు జరిపించాలంటే ఖర్చు చాలా హెచ్చుగ అవుతుంది. ఎక్కడైనా శాంతిభద్రతలకు భంగం కలిగే వాతావరణం వుంటే మాత్రం తప్పకుండా రహస్య పద్ధతిని అవలంబిస్తాం. పంచాయతీలకు అవసరమైన కొగిలాలు ఫారములు వగైరాకోసం సహకార ముద్రణాలయం పెట్టాలని ఒక సభ్యుడుచేసిన సూచన గమనించతగింది. పంచాయతీలుచేసే పనులు కంట్రాక్టర్లద్వారా గాక కార్మిక సహకార సంఘాల ద్వారా జరగాలనడం సమంజసమైనది. పరిశీలిస్తాము. గ్రామాలలో గ్రంథాలయాల స్థాపనకు సభ్యులు పూనుకుంటే ప్రభుత్వం సహాయం చేస్తుంది. స్థానికసంస్థల ఉద్యోగులకు ఇచ్చే దుస్తులకు చేనేత వస్త్రాలే ఉపయోగించాలని ప్రభుత్వం తలంపు".

"స్థానిక సంస్థల ఉద్యోగుల వేతనాల సమస్య చాల చిక్కు సమస్య. తగు సిఫార్సులు చేయడానికి వేతనాల సంఘాలకు మరికొంత వ్యవధి ఇవ్వక తప్పదు."

"పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల శాసనం చేయడంలో జాగు జరగడం లేదు. పంచాయతీలకు ఆర్థిక స్థోమతు పెంపొందించేందుకే ప్రభుత్వం కృషి చేస్తున్నది. పంచాయతీలు చేయగలిగిన పనులన్నీ వారికే వప్పగించాలని మా ఉద్దేశ్యం. వారికి బాధ్యతలు ఇచ్చి తగు ఆర్థిక వనరులు సృష్టించకపోవడం సబబుకాదు. అందుకు చేపలు పట్టే అధికారంలాంటివి వాటికి ఇవ్వాలని నిశ్చయించాం. ఇందువల్ల జాలర్లకు ఇబ్బంది జరిగేమాట నిజమే. ఈ విషయాన్ని పరిశీలిస్తాం. గ్రామ పంచాయతీలకు హైదరాబాదు చట్టం క్రింద భూమివల్ల వచ్చే ఆదాయంలో 15 శాతం ఇవ్వాలని వుంది. కాని 6 లేక 7 శాతమునకు మించి ఎక్కడా ఇవ్వలేదు. మద్రాసు చట్టంక్రింద 12 శాతం ఇవ్వాలి. కర్నూలులో ఈ పద్ధతిని నూర్చారు. పంచాయతీ ఇంజనీరింగ్ సర్వీసుక్రింద వసూలు చేస్తున్న 4 శాతం హెచ్చుగవుంటే తగ్గిస్తాం. పంచాయతీల పరిపాలన ఖర్చు వాస్తవంగ ఎంత జరుగుతోందో పరిశీలించమని స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టరు జనరలును కోరాం."

స్థానిక సంస్థలలో ప్రభుత్వ జోక్యం

"పంచాయతీలకు, పురపాలక సంఘాలకు వార్డుల నిర్ణయంలోనూ, వాటి వ్యవహారాల్లోనూ ప్రభుత్వం జోక్యం కలిగించుకుంటున్నదని డాక్టరు ఎ. బి. నాగేశ్వరరావులాంటి వారు ఆరోపణలు చేయడం సబబుగాదు. చట్టంప్రకారమే ఏచర్యఅయినా తీసుకుంటున్నాం. ఇల్లా సంకుచిత దృష్టితో ఆరోపణలు చేయవద్దని కోరుతున్నాను. గద్వాల్ పేట బోర్డు ఉన్నతి పాఠశాల గురించి శ్రీ కాకాని వెంకటరత్నం చేసిన విమర్శ విడ్డూర్యంగా వుంది. వారెన్నడూ నాకు దీన్ని గురించి చెప్పలేదు."

"ఖమ్మం కలెక్టరు కార్యాలయంలో నేను చేసిన ప్రసంగంపై సభ్యులు విమర్శించటం ఆశ్చర్యకరంగా వుంది. నేను ఏ రాజకీయ పక్షానికి చెందిన కార్యకర్తలైతే, విన్నపం చేస్తే పరిశీలించమని ఉద్యోగులను కోరాను. అంతే. రావినారాయణరెడ్డిగారు ప్రసంగిస్తున్న సభలో ఎవరో రాళ్ళు రువ్వారని ఆరోపిస్తున్నారు. రాళ్ళు రువ్వడం కమ్యూనిస్టులు నేర్పిన విద్యయే. "నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా" అని ఎవరైనా ఆ పని చేయడానికి పూనుకుంటున్నారేమో. రాళ్ళు వేయవలసిందే.....

రావి నారాయణరెడ్డి: అధ్యక్షా, బైట జరిగే వాటిని సభలో ప్రవేశపెట్టడం సబబా?

సభాపతి: ఇందులో అక్రమం ఏమీలేదు.

ఈ సమయంలో డాక్టరు ఎ. బి. నాగేశ్వరరావుతో సహా పలువురు సభ్యులు మాట్లాడాలని లేచే సరికి అవకాశంఇవ్వటానికి మంత్రిఅంగీకరించలేదు. సభాపతి కూడ ఒకరు ప్రసంగిస్తూవుంటే మరొకరు ఆటంకపర్చ కూడదన్నారు.

ఒక సభ్యుడు ఏదైనా ఆరోపణ చేస్తే విచారణచేయ నవసరంలేదని మంత్రి చెప్పవచ్చునా అని శ్రీ ఓబుల రెడ్డి ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి: సభ్యులు ఉద్రిక్తత ఏర్పడకుండా చూడాలి.

శ్రీ రావి నారాయణరెడ్డి: ఆ సలహాను ముఖ్యమంత్రి తమ సహచరునికి ఇవ్వాలి.

ముఖ్యమంత్రి: నా సహచరులకు ఎప్పుడు ఎల్లాంటి సలహా ఇవ్వాలో నాకు నారాయణరెడ్డి చెప్పనక్కర్లేదు.

సభాపతి: ప్రసంగాన్ని ఆటంకపరచాలని ఎవరు యత్నించినా అంగీకరించను.

భాట్టం శ్రీరామమూర్తి: నిరాధారమైన ప్రకటనలుచేస్తే ఆటంకపరచకపోతే విశదీకరణ చేయడం?

సభాపతి: నాకు అసందర్భమని తోస్తే ఎవరు ప్రసంగిస్తున్నా కూర్చోపెడతాను.

శ్రీ యల్లమందారెడ్డి, మరికొందరు ఏదో అభ్యంతరం అంటూ లేచారు. అందులో పాయింటుఆఫ్ ఆర్డర్లు లేవని సభాపతి అన్నారు. ఏది పాయింట్ ఆఫ్ ఆర్డర్లు అవుతుందో సభాపతి నిర్ణయించి సభ్యులకు తెలపడం మంచిదని శ్రీ యం. ఎస్. రాజలింగం సూచించారు.

తరువాత ప్రసంగం పూర్తిచేయమని మంత్రిని సభాపతి కోరారు.

శ్రీ సంజీవయ్య ఇల్లా అన్నారు: "విచారణ అక్కరలేదని నేను అనడం లేదు. ఎక్కడ అల్లరి జరిగినా చర్య తీసుకోవలసింది ప్రభుత్వం. పురపాలక సంఘాలను రాజకీయ కారణాలపై రద్దు చేస్తున్నామనడం సరిగాదు. పరిపాలనా దృష్టితో అవి సక్రమంగా పని చేయకపోతే చర్య తీసుకోవలసి వస్తుంది."

తరువాత కోతితీర్మానాలను త్రోసివేసి మంత్రి కోరిన మొత్తాన్ని శాసనసభ మంజూరుచేసింది. శ్రీ కాశీరెడ్డి ప్రభృతులు తెచ్చిన కోతి తీర్మానము నకు అనుకూలంగా 39 వ్యతిరేకంగా 130 ఓట్లు వచ్చి వీగిపోయింది.

మార్కెట్ ధరలు

బొంబాయి మార్కెట్లు

బొంబాయి, మార్చి 10: ఈ వేళ బొంబాయి మార్కెట్లలో ముగింపు ధరలు ఇలా ఉన్నవి:

వెండి-బంగారాలు:

బంగారం రెడీ	119-9-0
ఫార్వర్డ్	118 9 6
హైలోస్	118 13 0, 118 8 0
పైమేనూరు బంగారం	119 13 0
వెండి రెడీ	197 7 0
ఫార్వర్డ్	197 5 0
హైలోస్	197 8 0, 197 3 0
సావరిన్	74 12 0

ప్రత్తి ఫ్యూచర్స్:

ఐ. సి. సి. మొగలాయి జరిలా మార్చి	677
హైలోస్	680.25, 676
మే	678.75
హైలోస్	681.75, 678.50

స్పాట్ ప్రత్తి:

బెంగాల్ దేశీ	625 740
ఊమ్రా	660 680
ఫోలేరా	650 660
జరిలా	720 760
విజయధరోచ్	895 915

విదేశాలవి:

కార్నక్	1500 1600
నూడాన్ ఏవరేజ్	1200 1500
అమెరికన్ 1-1/8 అంగుళాలు	1280 1300
అమెరికన్ 1-5/32 అంగుళాలు	1320 1340

నూనెగింజలు ఫ్యూచర్స్:

ఆముదాలు మే	158.12
హైలోస్	159.75, 157-87
వేరుసెనగ మే	184
హైలోస్	184.50, 183.57
అవిశెగింజలు మే	32.81
హైలోస్	33.06, 32.81
ప్రత్తివిత్తులు మే	128.50
హైలోస్	129.25 128

నూనెగింజలు రెడీస్:

వేరుసెనగబోల్ రెడీ	36-10-0
ఫిబ్రవరి-మార్చి	36-2-0
నైజామ్ రెడీ	36-14-0
కోరమాండల్ రెడి	37-8-0
క్వాలిటీ రెడీ	37-6-0
అవిశెగింజలు బోల్ రెడీ	32-8-0
ఫిబ్రవరి మార్చి	32-10-0
హ్మాల్ రెడీ	31-4-0
ఆముదాలు మద్రాసు రెడీ	30-12-0
బోల్ రెడీ	29-10-0
కర్రవిత్తులు రెడీ	22-8-0
సిగర్ విత్తులు రెడీ	28-4-0
వేరుసెనగనూనె రెడీ	19-2-0
మార్చి	19-2-0
ఏప్రిల్	19-9-0
అవిశెనూనె రెడీ	17-11-0
ఆముదం ఫస్ట్ పెవర్ రెడీ	17-8-0
కమర్షియల్ రెడీ	16-14-0

పరకలు:

పంచదార రెడీ	110-119
పత్తిక్యూరం రెడీ	59-50
పొదిరసం రెడీ	8, 350
కర్పూరం రెడీ	9.75
లవంగాలు రెడీ	790
కిందరెడీ	395
నల్ల మిరియాలు రెడీ	96-0-0
కొబ్బరినూనె రెడీ	29-0-0
మార్చి	28-15-0
ఏప్రిల్	29-3-0

లోహాలు:

సీసం రెడీ	78.50
తుత్తునాగం రెడి	92.50
సత్తు రెడీ	150

కెర్స్ రేట్లు

ఈ రాత్రి 10 గంటలకు ఉన్న ధరలు ఇవి:

తాతా ఆర్డినరీ	180.25
ఇండియన్ బ్యాంక్	23.28
బొంబాయి టియింగ్	58.80
సింధియా	19
ప్రత్తి ఐ. సి. సి. మొగలాయి	
జరిలా మే	678.50
ఆముదాలు మే	1[illegible]8.25
వేరుసెనగ మే	183.75
వండి ఫార్వర్డ్	197
బంగారం ఫార్వర్డ్	118 8

మిరియాల ధరలు

కొచిన్, మార్చి 10:—కొనుగోలుదారులు ముందుకు రావడంవల్లను, విదేశాల మార్కెట్లలో గిరాకీ మూలముగాను ఈవేళ మిరియాలు ఫ్యూచర్స్ ధరలు పెరిగినవి. ఫార్వర్డ్ వ్యాపారంలో సుమారు 200 టన్నుల సరకు చేతులు మారినవి. మార్కెటుకు 40 పుట్లు రాగా 50 పుట్లు విడుదల అయినవి.

ఈ వేళ ముగింపు ధరలు ఇలాఉన్నవి:

హాంబ్రిడెడ్ వయ్యిట్ కు—	
రెడీ	119
మార్చి	121
మే	122
ఏరని మిరియాలు రెడీ (పుట్టికి)	639.12

హైదరాబాదు

హైదరాబాదు, మార్చి 11: (శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.)

1 సన్నబియ్యం కొ.	56.62 పా67.77
2 దొడ్డుబియ్యం	52.50/53.00
3 అక్కుళ్ళబియ్యం	53.00/54.37
4 19 పంబరుబియ్యం	55.00/56.00
11 తెల్లజొన్నలు	40.00/42.00
12 చవాతిజొన్నలు	35/35.50
13 పచ్చజొన్నలు	36/37.00
14 పసుపు	64.00/65.00
15 కందులు	69.25/70
16 ఎర్రకందులు చిన్నవి	60.00/63.75
17 పెసలు	57.00/65.50
18 మినుములు	57.50/61
20 శెనగలు	65.50/66
21 ఉలవలు	34.25/36
22 బెల్లము	52.00/54.00
23 మిర్చి	170.00/200.00
24 చింతపండు	85.00/100.00
25 ఉర్రగడ్డ	15.00/24.00
26 గోధుమలు	70./81
27 ఎఱ్ఱ గోధుమలు	60.50/61
28 మక్కజొన్నలు	73.00/75.12
29 కుసుమలు	45/48
30 నువ్వులు	85.00/105.00
31 ఇలాతిపలుకుచిన్నది	64.50/66.75
32 ఇలాతిపలుకు పెద్దది	89/91
33 ఆముదాలు	60.50/62.50
34 పత్తిగింజలు	37.00/39.00
35 నూనె 12 శేర్లు	17.19
36 పెద్దకందిపప్పు	90.00/92.00
37 చిన్నకందిపప్పు	78.00/82.00
38 మినపపప్పు	75.00/77.00
39 పెసరపప్పు	80.00/88.00
40 శనగపప్పు	79/80
41 పీరశనగపప్పు	80.00/84.00
42 లంకపప్పు	66/67
43 ధనియాలు	48.75/119.00
44 ఇలాతికొయ	67.50

మద్రాసు

వెండి బంగారం ధరలు

మద్రాసు, మార్చి 11:

సవరను (చిల్లరధర)	రు. 77-0-0
పెట్లా బంగారం తులం	121-0-0
నూసా బంగారం	రు. 119-0-0
వండిదిమ్మెలు రెడీ(100 తు)	200-8-0
వెండి చిల్లరధర (తులం)	2-0-6

వేరుశనగ నూనె

(500 పౌనుల బారువ 1 కి)

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా	
ఎక్స్‌పెల్లర్ 8% యస్. యస్. ఎ. రెడీ	రూ. 840.00

(బారువ 1 కి రూ 25 ఎక్సైజు పన్ను అమ్మకాలపన్నుతో సహా)

వేరుశనగపప్పు

(531 పౌనుల బారువ 1-కి)

(ఎండకాలపు వేరుశనగపంట)

సుపీరియల్	రు. 176-177
బోల్డు	రు. 170

కొబ్బరినూనె

(37½ పౌనుల డబ్బా 1-కి)

క్విలన్ యం. యస్.	రూ 40.00
ఆరోస్	రూ 38.75
రాజా	రూ 39.00

(అమ్మకంపన్ను అదనం)

ఆముదం

500 తిరుపత్తూరు	310.00

చక్కెర

(2 హం)

సామర్లకోట	112.50
నైజాం	112.56

బొంబాయి మార్కెట్

బొంబాయి, మార్చి 11:

వెండి రెడీ	రు. 197-14-0
బంగారం రెడీ	రు. 119-2-0
సవరన్	74-10-0

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

శుక్రవారం, మార్చి 13:

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 కె. తిరుమలాచార్యులు: వీణ 7-40 "గాంధీ చర్చ" 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 ఎస్. ఎస్. జయకుమారి: భజన్.

మ॥ 12-30 శ్రీమ్ సంసార్ (హిందీ) 1 కార్మికుల కార్యక్రమము 1-30 నూర్జహాన్ బేగమ్ 1-50 తె.వా. 2 వీణ 2-10 ఉర్దూలో వా. 2-20 పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాద్య సంగీతము 3 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడనుండి రిలే) 3-30 విరామ సంగీతము 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా. 6-15 రూపకము (ఉర్దూ) 6-45 సుగమ్ సంగీత్ 7 తె. వా. 7-15 గాంధీ చర్చ(ఉర్దూ) 7-30 కర్ణాటక సంగీత కచేరీ 9 ఆం. వా. 9-15 ఉ. వా. 9-30 లలిత్ సంగీత్ 9-50 నూర్జహాన్ బేగమ్: హిందూస్థానీ గాత్రసంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె.

(80.86 మీటర్లు)

మ॥ 12-30 కె. తిరుమలాచార్యులు: వీణ 1 ఎ వలె 1-50 తె. వా. 2 ఎ వలె 2-10 వీణ 2-20 నాదస్వరం. 2-50 ఎ వలె.

(60.14 మీటర్లు)

సా॥ 6 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ వలె 9-15 కర్తవ్యం: నాటిక 9-30 ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 కె. తిరుమలాచార్యులు: వీణ (హైదరాబాద్ నుండి రిలే) 7-40 గాంధీచర్చ (హైదరాబాద్ నుండి రిలే) 8 అం. వా. 8-15 హిం. వా.

మ॥ 12-30 అల్లంరాజు సోమేశ్వరరావు 1 కార్మికుల కార్యక్రమము 1-30 డి. వి. పలూస్‌కర్ 1-50 తె. వా. 3 మాధ్యమిక పాఠశాలవిద్యార్థులకు 3-30 త్రోలీలు కోరికపాటలు 3-45 ఉన్నతపాఠశాల విద్యార్థులకు(హైదరాబాద్ నుండి రిలే.)

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-0 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 తిరుచ్చివలె 9 ఆం. వా. 9-15 కర్తవ్యం (హైదరాబాద్ నుండి రిలే) 9-30 లలిత్ సంగీత్ (హైదరాబాదునుండిరిలే) 9-50 అల్లంరాజు సోమేశ్వరరావు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానము, 7-0 తుదిప్పాడల్‌గళ్ 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళము) 7-15 త. వా. 7-30 కుంభకోణం ఎస్. పక్కిరి స్వామిపిళ్ళై 6 నాదస్వరం (తిరుచ్చినుండి రిలే) 8-0 మధురగీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (తమిళము) 1-0 మాదర్ నిరప్పి 1-30 గానమంజరి. 1-40 హిం. వా. 1-50 గీతమంజరి. 2-0 త. వా. 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (తమిళము)

సా॥ 5-30 వీణ, గోటువాద్యం: నిలయ విద్వాంసులు 5-45 గాంధీచర్చ (తిరుచ్చినుండి రిలే) 6-0 భజన్ 6-5 ప్రాంతీయ శెయిదిగళ్ (తమిళము) 6-15 గ్రామనిగప్పిగళ్ (తిరుచ్చినుండి.రిలే) 7-15 త.వా. 7-30 టి. కె. రంగాచారి (తిరుచ్చినుండి రిలే) 9-0 వాద్యగోష్ఠి 9-30 లలిత సంగీతం 9-45 సంగీతామృతం: ద్వాతం వెంకటస్వామి నాయుడు: వయులిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 మద్రాస్ (ఎ) వలె 7-0 తెలుగులో వా. 7-15 సంగీతమంజరి 7-30 మద్రాస్ (ఎ) వలె 8-0 ఆంగ్లమున వా.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమము (తమిళము) 12-30 మద్రాస్ (ఎ) వలె 1-0 కదంబం 1-30 ఆంగ్లమున వా. 1-40 గీతమంజరి 1-50 తెలుగులో వా. 2-0 లలిత సంగీతం 2-10 మద్రాసు (ఎ)వలె.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతము 5-50 స్థానికప్రకటనలు, వాణిజ్య వా. 6-0 ఆంగ్లమున వా. 6-5 మద్రాస్ (ఎ) వలె 6-15 'పంచామృతం' 6-30 ఎస్. రామస్వామి 7-0 తెలుగులో వా. 7-15 సంగీతమాల 7-30 మద్రాస్ (ఎ) వలె 9-0 ఆంగ్లమున వా. 9-15 భరతనాట్యం (ప్రసంగం): పి. వి. రాజమన్నార్ 9-25 వాద్యగోష్ఠి 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

కావలెను

ఈ క్రిందిఊళ్ళలో ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
పాదిలి	నెల్లూరు
ఫిరంగిపురం	గుంటూరు.

ప్రకటన

కంకిపాడులో (కృష్ణాజిల్లా) ఆంధ్రపత్రిక, సచిత్రవారపత్రిక, భారతులను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ సయ్యద్ మజీద్ సాహెబ్ శ్రీ ఎస్. వన్నూర్‌ను 1-2-'59 తేదీనుండి మా న్యూస్ వెండరుగ నియమించితిమి.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ఆంధ్ర టీచరు - మేనేజర్ల మహాసభలు

గుంటూరు హిందూ కాలేజీ హాలులో ది 15-3-59 ఆదివారము ఉ॥ 8 గంటల నుండి మైమహాసభలు జరుగును.

ఎయిడెడ్ స్కూళ్ళను ప్రభుత్వము స్వాధీనము చేయకొనుటను గురించి చర్చలు జరుగును. రాష్ట్రసంఘం స్థాపించబడును. టీచరు మేనేజర్లు ఎల్లరు విచ్చేయ ప్రార్థన.

దెలిగేటు రునుము రు. 2.

గుంటూరు, 8-3-59. } కొత్తపల్లి సీతారామయ్య. దేశిరాజు సుబ్బారావు. కన్వీనర్లు.

సర్వారావుపేట మ్యునిసిపాలిటీ.

సర్వారావుపేట పురపాలక సంఘములో పనిచేయుటకు శెకండరీ స్కూలు లీవింగు సర్టిఫికేటు లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగి ఉండి, మరియు టైప్ రైటింగు హయ్యర్ గ్రేడు పరీక్షలో ఉత్తీర్ణులయిన అభ్యర్థులనుండి, ది 20-3-1959 వ తేదీ వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. మరియు వారియొక్క వయస్సు, అనుభవములు తదితర వివరములు కూడా తెలుపవలయును.

ఉద్యోగము ప్రస్తుతము తాత్కాలికము. ఖాయమయ్యే అవకాశమున్నది.

(సం.) కె. వెంకట్రావు,
కమీషనరు.
మ్యునిసిపల్ ఆఫీసు, సర్వారావుపేట

మీరు హులబార్ గ్లోరీ టాయిలెట్ సబ్బును ఎన్నుకొన్నది చాల మంచిపని

ది వెజిటబుల్ సోప్ వర్క్స్, కోడికోడ్. 1.

క్రొత్త హిందీ వ్యాకరణము.

సుమన్ హిందీ వ్యాకరణము అను పేరుగల హిందీ వ్యాకరణము (తెలుగు) బయలు వెడలినది. తప్పులు లేక మాటలాడుటకు, వ్యాసములు, కథలువ్రాయుటకు, తన, జ్ఞానమిచ్చు గ్రంథ మిదియే. వెల రూ. 2-00 తపాలఖర్చు 0-67 న.పై

S. M. GOVINDARAJ, Author & Publisher, No. 22, P.M. Street, Puducherry. GU

హాంగ్‌కాంగ్‌కు భారత రాయబారి

న్యూఢిల్లీ, మార్చి 10: ప్రస్తుతం బ్రిటిషు తూర్పు ఆఫ్రికా, మధ్య ఆఫ్రికాలలో వ్యాపార కమీషనరుగా పనిచేస్తున్న శ్రీ ఫ్రెడ్‌రిక్ మెరియన్ డీమెల్లో కామన్ హాంకాంగ్‌లో భారత ప్రభుత్వ కమీషనరుగా నియమితులయ్యారనీ, ఆయన యీ పదవిని మే నెలలో స్వీకరిస్తారనీ విదేశాంగ మంత్రిత్వ శాఖ యీవారాంతపు పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, మద్రాసు, కడప, చిత్తూరు, బెంగుళూరు, హైదరాబాద్ పిలుపు ననుసరించి రాక

మీ జబ్బులకు

పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతితో సంప్రదించండి.

1. కాకినాడ: ప్రతినెల 12 వ తేదీ (శ॥ 7 నుండి 11 వరకు) రాన్స్ ఎం. ఎల్. హోం, మెయిన్ రోడ్. ఫోన్: 88.
2. రాజమండ్రి: ప్రతినెల 12 (మ॥ 1 నుండి సా॥ 6 వరకు) లాంటా నివాస. ఫోన్: 22-A.
3. ఏలూరు: ప్రతినెల 18 వ తేదీ (శ॥ 7 నుండి 11 వరకు) వసంత్ మహాలీ లాడ్జి. ఫోన్: 90-A.
4. విజయవాడ: ప్రతినెల 18 వ తేదీ (మ॥ 12-30 సా॥ 4-0 వరకు) పెరికిట హోటల్, సుమతి బిల్డింగ్స్. గాంధీనగర్ ఫోన్: 286.
5. గుంటూరు: ప్రతినెల 18 (సా॥ 5-0 నుండి 7-30) వరకు ఉదిక్ శ్రీ కృష్ణరావన్ స్ట్రీట్ రోడు. ఫోన్: 181.
6. నెల్లూరు: ప్రతినెల 14 వ తేదీ (శ॥ 7-30—మ॥ 11-30) హోటల్ అజంతా, ట్రంక్ రోడ్ ఫోన్: 100.
7. మదరాసు: ప్రతినెల 14వ తేదీ (సా॥ 3 నుండి 7-30) 28వ తేదీ (సా॥ 4—7-30) 29 వ తేదీ (శ॥ 7-30 నుండి 11-00 వరకు) ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్ రోడ్, మైలాపూర్, ఫోన్: 86461.
8. కడప: ప్రతినెల 15 తేదీ శ॥ (7-30 12-30 వరకు ట్రావెలర్స్ బంగళా. రైల్వే స్టేషన్ రోడ్, ఫోన్: 72.
9. చిత్తూరు: ప్రతినెల 15 వ తేదీ (సా॥ 4 నుండి 7-30 వరకు) ఓరియంటల్ లాడ్జి. బోర్డింగ్, & లాడ్జింగ్, బస్‌స్టాండు
10. బెంగుళూరు: ప్రతినెల 16 వ తేదీ (శ॥ 7-30—12-30; 27 తేదీ (సా॥ 3—7-30) 28వ తేదీ (శ॥ 7-30—12-30) మద్రాసుఉడిలాండ్స్ హోటల్ నెం. 5 వసంగ్‌టాంక్ రోడ్. ఫోన్: 2161.
11. హైదరాబాదు: ప్రతినెల 29 (సా॥ 4-0—7-30) 30వ తేదీ (శ॥ 7-30—12-30) తాజ్ మహాలీ హోటల్, కింగ్‌కోఠీ రోడ్, ఫోన్: 5591.

వేలంతప్పకుండుటకు వీరు విమానంలో వెళ్లుదురు. క్రింద వ్యాధులకు వీరి విజ్ఞానపై వైద్యసలహాపొందుటకు పై వేళలను గమనింపుడు. మూలశంఖ గుండెజబ్బు, మతిభ్రమ, అతిస్త్రీవ్యామోహం, శ్వేతకుష్ఠు, వరములు బలహీనత. రోదకాలు భగందరం, ఉబ్బసం. మూర్ఛ, అతిమూత్రం, జాతరోగము. రక్తదోషాలు.

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)

క్రీడారంగం

హైదరాబాదుకు సంపంగికప్

జాతీయ ఫుట్‌బాల్ పోటీలలో బొంబాయి పెగెలుపు

హైదరాబాదు—4, బొంబాయి—3

మద్రాసు, మార్చి 11: జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ సెమిఫైనల్ రౌండులో వీగిపోయిన జట్లకు గత సాయంకాలం ఇక్కడి కార్పొరేషన్ స్టేడియంలో పోటీ జరిగినది. హైదరాబాదుజట్టు 4-3 గోల్సుతో బొంబాయిని ఓడించి, సంపంగి కప్ గెలుపొందారు.

హైదరాబాదు జట్టు నిన్న అన్ని విధాలా బొంబాయికన్న మిన్నగా ఆడినారు. ప్రథమార్థంలో గోలు చేయడానికి చాలా అవకాశాలే కల్పించుకొన్నారు. మూడు గోల్సు చేసిన తరువాత కొంత నిర్లక్ష్యం ప్రదర్శించారు. లేకపోతే మొత్తంమీద ఏడు గోల్సు అయినాచేసి ఉండేవారు. అజీజ్ లేకపోవడంతో బాక్సుబలం కొంత తగ్గినది. నిన్న నబీ కూడా ఆడలేదు. నబీ స్థానంలో గోల్ కీపర్‌గా ఆడిన సలీమ్ విశేషమైన ప్రతిభ ప్రదర్శించారు. కనీసం రెండు పర్యాయాలు అయినా అసంభవమైన పరిస్థితులలో కూడా గోలు రక్షించి ప్రేక్షకుల మన్ననపొందారు. ఫార్వర్డ్సు కలిసి కట్టుగా ఆడి అవలీలగా బొంబాయి బాక్సును తప్పించుకొంటూ నిరంతరాయంగా బొంబాయి గోలుమీద దాడులు సాగిస్తూవచ్చారు. ఫార్వర్డ్సులో ముఖ్యంగా హమీద్, కణ్ణన్, జుల్ఫికర్ ప్రశంసార్హమైన విధంగా ఆడినారు. హమీద్ ప్రథమార్థంలో గాయపడ్డారు. తరువాత అంతవేగంగా పరుగెత్తలేకపోయారు.

బొంబాయి ఫార్వర్డ్సు ఆటదానికి విరుద్ధంగా ఉన్నది. అయినా విశేషమైన పట్టుదలతో తిరిగి మూడు గోల్సు చేయగలిగారు. బాక్సులో లతీఫ్ (కాప్టన్) మాత్రం తన ప్రతిభకు తగిన విధంగా ఆడినారు.

హైదరాబాదు తరఫున మొదట జుల్ఫికర్, తరువాత హమీద్ గోలు చేశారు. సెంటర్ ఫార్వర్డ్ కణ్ణన్ రెండు గోల్సు చేశారు.

బొంబాయి తరఫున దేవదాస్, సుగుణన్, ఫ్రాంకో తల ఒక గోలు చేశారు.

పోటీ ముగిసినపిదప టి. ఐ. సైకిల్స్ ఫాక్టరి జనరల్ మానేజరు శ్రీ ఎస్. కె. అయ్యర్ హైదరాబాదు జట్టుకు సంపంగికప్ బహూకరించారు.

జట్లు:

హైదరాబాదు—సలీమ్; యూసఫ్ ఖాన్, కలీమ్, అబుల్ హసన్; పాట్రిక్, గఫూర్; మోయిన్, హమీద్, కణ్ణన్, జుల్ఫికర్, యూసఫ్.

బొంబాయి - నారాయణ్; శేఖర్, సునీల్, లతీఫ్; చంద్రశేఖరన్, అంథోని; సుగుణన్, ఫ్రాంకో, డీసోజా, దేవదాస్, జాఫర్.

రిఫరీ—పి. టి. కణ్ణియప్పన్ (మద్రాసు).

ఫైనల్ పోటీ

ఈవేళ సాయంకాలం ఫైనల్‌లో బెంగాల్, సర్వీసెస్ జట్లకు పోటీ జరుగుతుంది. మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురాం మేఢీ అధ్యక్షత వహిస్తారు.

సంతోష్ ట్రోఫీ ఛాంపియన్‌షిప్ టూర్నమెంటు ఇంతవరకు 17 సంవత్సరాలు నిర్వహించారు. బెంగాల్ జట్టు 11 సంవత్సరాలు ఫైనల్ చేరుకొన్నారు. ఎనిమిది సంవత్సరాలు గెలుపొందారు. 1956 లో హైదరాబాదుతో పోటీలో వీగిపోయారు.

సర్వీసెస్ జట్టు కేవలం ఒక్కసారి మాత్రమే ఫైనల్ చేరుకొన్నారు. అది 1954 లో మద్రాసులో జరిగినది. ఆ ఏడాది బొంబాయితో పోటీలో వీగిపోయారు.

బెంగాల్ 3 వికెట్లకు 163

రన్‌జీ ట్రోఫీ ఫైనల్

బొంబాయి, మార్చి 10: ఇక్కడి బ్రాబోర్న్ స్టేడియమ్‌లో సాగుతున్న రన్‌జీ ట్రోఫీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో నాలుగవ రోజు నేడు ఆట ముగిసేసరికి బెంగాల్ జట్టు రెండవ ఇన్నింగ్సులో 3 వికెట్లకు 163 పరుగులు చేశారు.

అంతకుముందు బొంబాయి జట్టు 9 వికెట్లకు 586 పరుగులుచేసి రెండవ ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు.

ఈపోటీ రేపు సమాప్తం అవుతుంది. గెలుపొందడానికి బెంగాల్ జట్టు ఇంకా 492 పరుగులు చేయవలసి ఉన్నది. ఇది దాదాపుగా అసంభవం. బొంబాయి గెలుపొందడం తథ్యమనే గోచరిస్తున్నది.

బొంబాయి రెండవ ఇన్నింగ్సులో అజిత్ వాడేకర్ 144 నిమిషాలు ఆడి 85 పరుగులు చేశారు. 13 బౌండరీలు కొట్టారు. అమ్రోలీవాలా (44), వాడేకర్ కలిసి 91 నిమిషాలలో 90 పరుగులు చేశారు.

బెంగాల్ రెండవ ఇన్నింగ్సులో ఓపెనింగ్ బాట్స్‌మన్ పంకజ్ రాయ్ అవుటు కాకుండా 66 పరుగులు చేశారు. కీప్ సిలెట్ చాలా సమర్థంగా ఆడి 58 పరుగులు చేశారు.

స్కోరు వివరాలు:

బొంబాయి మొదటి ఇన్నింగ్సు	294
బెంగాల్ మొదటి ఇన్నింగ్సు	176
బొంబాయి రెండవ ఇన్నింగ్సు—	
ఎమ్. ఎల్. ఆప్టే (భట్టాచార్జీ)	157
ఎ. ఎల్. ఆప్టే (ముఖర్జీ)	11
హార్డికర్ (ముఖర్జీ)	12
కన్నీ (బోస్)	111
వాడేకర్ (బోస్)	85
అమ్రోలీవాలా (ఘటర్జీ)	14
తమానే (రన్ అవుటు)	30
లెలే (ఘటర్జీ)	2
పాయ్ (బోస్)	0
దాల్వీ (నాట్ అవుటు)	86
రమాకాంత్ దేశాయ్ (నాట్ అవుటు)	80
ఎక్స్‌ట్రా	17
మొత్తం 9 వికెట్లకు	586

పరుగులు చేసి ముగిసినట్లు ప్రకటించారు.

బౌలింగ్ వివరాలు:

ముఖర్జీ	14-1-53-2
ఘటర్జీ	34-4-116-2
బోస్	39-7-125-3
భండారీ	22-1-88-0
భట్టాచార్జీ	15-0-62-1
మిత్రా	8-1-25-0
మిత్రా	5-0-37-0
రాయ్	2-1-8-0
సిలెట్	2-0-5-0

బెంగాల్ రెండవ ఇన్నింగ్సు—

పి. రాయ్ (నాట్ అవుటు)	66
గిల్ క్రిస్టు (లెలే)	19
సిలెట్ (దేశాయ్)	58
మిత్రా (దేశాయ్)	0.
వి. భండారీ (నాట్ అవుటు)	15.
ఎక్స్‌ట్రా	5
మొత్తం 3 వికెట్లకు	163.

జాతీయ హాకీ క్వార్టర్ ఫైనల్

ఉత్తరప్రదేశ్, బెంగాల్ జట్లు పోటీ తిరిగి డ్రా

హైదరాబాదు, మార్చి 10: జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ టూర్నమెంటు క్వార్టర్ ఫైనల్ నేటి సాయంకాలం ఇక్కడి పోలీసు స్టేడియమ్‌లో ఉత్తరప్రదేశ్, బెంగాల్ జట్లకు రెండవ పర్యాయం జరిగిన పోటీ తిరిగి డ్రా అయినది. ఉభయపక్షాల వారు గోలు చేయలేదు. ఈ జట్లకు మూడవసారి శుక్రవారంనాడు పోటీ జరుగుతుంది.

ఈ వేళ బెంగాల్ సెంటర్ హాఫ్ చక్రవర్తి ద్వితీయార్థంలో గాయపడి ఆట నుంచి విరమించుకొన్నారు. ఉత్తరప్రదేశ్ జట్టుదే పైచేయిగా ఉన్నది. కాని గోలుచేయడానికి వారికి ఒక్క అవకాశమైనా లభించలేదు. బెంగాల్ బాక్సులో శర్మ, తన్వర్ హుస్సేన్ గొప్పగా ఆడి వారిని విజయవంతంగా ప్రతిఘటించడమే దానికి కారణం.

టేబుల్ టెన్నిస్ జట్టుకు థాకర్సే నాయకత్వం

పూనా, మార్చి 10: పశ్చిమ జర్మనీలో డార్ట్‌మండ్‌లో మార్చి 27 తేదీని ప్రారంభమయ్యే ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్స్‌లో పాల్గొనే భారత జట్టుకు సుధీర్ నాయకత్వం వహిస్తారు.

భారత జట్టులో ఈ దిగువ పేర్కొన్న ఆటగాళ్ళు ఉన్నారు: థాకర్సే కాప్టన్ జాతీయ ఛాంపియన్ గౌతమ్ దివాన్, కె. నాగరాజ్, జయంత్ వోరా.

స్వేత్లింగ్ కప్ ఛాంపియన్ షిప్ (పురుషులు) పోటీలలో భారత జట్టు 'సి' మండలం పాల్గొంటారు. ఈమండలంలో క్రిందటి ఏడాది ఛాంపియన్ షిప్ గెలిచినదేశం జపాన్, యుగోస్లావియా, ఆస్ట్రేలియా, నెదర్లాండ్సు, తూర్పు జర్మనీ, భారతదేశం, ఇటలీ, డెన్మార్క్, కెనడా ఉన్నవి.

ఎ. భాస్కరరావుకు ఛాంపియన్ షిప్

ఏలూరు కళాశాల వార్షిక క్రీడలు

ఏలూరు, మార్చి 8: ఇక్కడి సర్ సి. ఆర్. రెడ్డి కళాశాల వార్షిక క్రీడోత్సవం ఫిబ్రవరి 28 వ తేదిని జరిగినది. సీనియర్ బాలుర వ్యాయామ క్రీడల పోటీలలో ఛాంపియన్ షిప్‌ను ఎ. భాస్కరరావు గెలుపొందారు.

నాటి సాయంకాలం జరిగిన సభకు గుంటూరు హిందూ కళాశాల ప్రధానాధ్యాపకులు శ్రీ వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. స్థానిక కళాశాల ప్రధానాధ్యాపకులు శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం వార్షికనివేదిక సమర్పించారు. వ్యాయామ విద్యాదర్శకులు శ్రీ జి. జార్జి క్రీడల పోటీలు నిర్వహించారు.

ఆయాపోటీలలో మొదటి రెండు స్థానాలను ఆక్రమించిన విద్యార్థులు:

సీనియర్స్ వ్యాయామ క్రీడలు:

100. మీటర్లు—1. ఎ. భాస్కరరావు. 2. బి. వెంకటరావు.

200. మీటర్లు—1. ఎ. భాస్కరరావు. 2. జి. వి. పి. ఆర్. విఠల్.

400. మీటర్లు—1. కె. వెంకటేశ్వరరావు. 2. ఎ. వాసుదేవరావు.

800. మీటర్లు—1. ఎ. భాస్కరరావు, 2. జి. వి. పి. ఆర్. విఠల్.

ఒక మైలు—1. కె. వెంకటేశ్వరరావు. 2. జి. వి. పి. ఆర్. విఠల్.

5,000 మీటర్లు—1. కె. వెంకటేశ్వరరావు. 2. జి. వి. పి. ఆర్. విఠల్.

హైజంప్—1. కె. గోపాలకృష్ణ. 2. కె. వి. కృష్ణారావు.

హాఫ్ స్టెప్ అండ్ జంప్—1. ఎ. భాస్కరరావు. 2. బి. వెంకటరావు.

లాంగ్ జంప్—1. ఎ. భాస్కరరావు. 2. బి. వెంకటరావు.

పుట్ పుట్—1. ఎమ్. కె. శర్మ. 2. పి. శ్యామ్యూల్.

డిస్కస్ త్రో—1. ఎమ్. కె. శర్మ. 2. హెచ్. ఎ. ఎస్. బాబీ.

జావెలిన్ త్రో—1. ఎ. భాస్కరరావు. 2. టి. నరసింహారావు.

4 × 100 మీటర్లు రిలే—1. నాలుగవ ఏడాది విద్యార్థులు. 2. మూడవ ఏడాది విద్యార్థులు.

4 × 400 మీటర్లు రిలే—1. నాలుగవ ఏడాది విద్యార్థులు 2. మూడవ ఏడాది విద్యార్థులు.

బాలికల వ్యాయామ క్రీడలు:

50 మీటర్లు—1. వి. అనూరాధ. 2. వి. రాజేశ్వరి.

బాక్ త్రో—1. వి. అనూరాధ. 2. టి. ఆర్. నిర్మల.

మ్యూజికల్ ఛైయిర్స్—1. వి. రాజేశ్వరి. 2. వి. సరస్వతి.

బాలికల ఆటల పోటీలు:

బాడ్మింటన్ డబుల్స్—1. వి. సుదేవి, పార్ట్నర్. 2. టి. ఆర్. నిర్మల, పార్ట్నర్.

రింగ్ టెన్నిస్ డబుల్స్—1. వి. అనూరాధ, పార్ట్నర్. 2. వి. సుదేవి పార్ట్నర్.

కారమ్స్ డబుల్స్—1. వై. వసుంధర, పార్ట్నర్. 2. ఎస్. సావిత్రి, పార్ట్నర్.

నైజాం గోల్డ్‌కప్

ఫుట్‌బాల్ టూర్నమెంటు

హైదరాబాదు, మార్చి 9: హైదరాబాదు ఫుట్‌బాల్ సంఘం యాజమాన్యాన నైజాం గోల్డుకప్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ టూర్నమెంటు ఏప్రిల్ నెలలో ఇక్కడ ప్రారంభం అవుతుంది. 10,000 రూపాయల విలువ కలిగిన ఈ గోల్డుకప్‌ను నైజాం విరాళంగా ఇచ్చారు.

ఈ టూర్నమెంటులో బొంబాయి, బెంగాల్ జట్లతో కలిపి దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందినజట్లు పాల్గొనగలవని తెలుస్తున్నది.

పటాస్కర్ తీర్పు అమలు చేయడంలో జాగుకూడదు

సరిహద్దు ప్రజలు అవస్థలపాలవుతున్నారని శాసనసభలో రామకృష్ణంరాజు విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 10: పటాస్కర్ తీర్పుఅమలుకు వెంటనే చర్యలు తీసుకోవాలని శ్రీ ఆర్. బి. రామకృష్ణంరాజు సూచించారు. ఈమార్పువిషయం తేలనందున సరిహద్దుగ్రామాల ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారని కూడ ఆయన అన్నారు.

ఇవ్వాళ ఉదయం శాసనసభలో రెవిన్యూపద్దుపై మాట్లాడుతూ జమీందార్లకు ఏ ప్రభుత్వమూ పరిహారం చెల్లించటం లేదనీ చివరికి ఎవరు ఇవ్వాలో కూడ అస్పష్టంగా వుందని శ్రీ రాజు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంముందు వెంటనే పరిహారం చెల్లించి దరిమిలా మద్రాసుప్రభుత్వంతో లెఖ చూసుకోవాలని కోరారు.

"భూమి మీద అనేక రకాల పన్నులతో రైతుకు భారం ఎక్కువ అయింది. రైతులనుండి సర్వే ఛార్జీలు వసూలుచేయటం న్యాయం కాదు. వీలుంటే ఆఖర్చును ప్రభుత్వమే భరించాలి లేదా వాయిదా బందీని వసూలు చేయాలి. ఈనాం రైతులనుండి పన్నులను గూడ వాయిదాల మీద వసూలుచేయాలి. మెనరు ఈనాం దార్లకు ప్రత్యేకంగా కొంత పరిహారం ఇవ్వాలి. సెటిల్‌మెంటు తగాదాల పరిష్కారాధికారమును తహశీల్దార్లకు గాక న్యాయస్థానాలకు అప్పగించాలి. అవసరమైతే ప్రభుత్వం అందుకు వీలుగా శాసనమును సంస్కరించటం కూడ అవసరం.

పంచాయతీల బాధ్యతలు ఎక్కువ అవుతూవున్నందున భూమి శిస్తునుండి పంచాయతీల వాటాను 12.5% నుండి ఫెంచాలి" అని శ్రీ రాజు కోరారు.

ఆతరువాత శ్రీ జి. పరంధామయ్య మాట్లాడుతూ భూమి శిస్తులో పంచాయతీల వాటాను 25% చేయాలన్నారు. పరిపాలనలో బరువు తగ్గించేనిమిత్తం డిప్యూటీ కలెక్టర్లు, రెవిన్యూ సివిజనల్ ఆఫీసర్ల ఉద్యోగాలను రద్దుచేయాలని కోరారు. గ్రామోద్యోగులకు ఇచ్చే ప్రతిఫలమును ఎక్కువ చేయాలని శ్రీ పరంధామయ్య చెప్పారు.

అంతకుముందు శ్రీ కె. యల్. నరసింహారావు (కమ్యూనిస్టు) మాట్లాడుతూ ఆహారసమస్యను పరిష్కరించలేక పోయినందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు. రక్షితకౌలుదార్లను భూమినుండి తొలగిస్తూవున్నారు. ఖమ్మం జిల్లాలో అల్లా నూటికి 57 మందిని తొలగించి భూస్వాములు స్వంతసేద్యం ప్రారంభించారని చెప్పారు.

శ్రీమతి వాణీ రమణారావు (కాంగ్రెసు) నూగూరు తాలూకాలోని జమీందారీ విధానమును రద్దుచేయాలన్నారు. ఏజన్సీ ప్రాంతంలోని గ్రామోద్యోగులలో గల జీతాలవ్యత్యాసాలను తొలగించాలని కోరారు.

శ్రీమతి టి. సదాలక్ష్మి (కాంగ్రెసు) ఇప్పటివ్వుణుండి నాటు సారాయి తీయనీ ప్రభుత్వానికి ఆదాయం మరికొంత వస్తుందన్నారు.

శ్రీ దివికొండయ్య (కాంగ్రెసు) మాట్లాడుతూ ఆచార్యరంగా, శ్రీ కె. యం. మున్షీ, రాజాజీలాంటి ప్రముఖులు సహకారసేద్యం ఆచరణ. యోగ్యంకాదని అంటున్నారనీ ఆ స్థితిలో దానిని అమలుచేస్తామనటంలో అర్థంలేదనీ అన్నారు. ఎంగ్లోకౌలంగా సాగుచేసుకుంటున్న బంజర్లను ఇటీవలి వుత్తర్వుల ననుసరించి ప్రభుత్వం తీసివేసు కుంటున్నారనీ చెప్పారు.

శ్రీ జి. నారాయణ (కాంగ్రెసు) ఖాళీగవున్న అడవి భూమిని రైతులకు ఇచ్చి తద్వారా ఆహారోత్పత్తిని అధికం చేయాలని కోరారు. ఈ విధంగా 50 వేల యకరాలను సాగుక్రిందకి తీసుకొని రావచ్చన్నారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (సోషలిస్టు) మాట్లాడుతూ ప్రణాళికల అమలుకు వీలుగా పరిపాలనా యంత్రాంగాన్ని సంస్కరించేందుకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. సహకారసేద్య పథకమును బలపర్చారు.

గ్రామోద్యోగులకు విద్యా అర్హతలు నిర్ణయించే ప్రతిపాదనను విరమించుకోవాలనీ, జీతాలు పెంచితే పని ఎక్కువ జరుగుతుందనీ, పంచాయతీలకు శిస్తు వసూళ్ళనుండి ఎక్కువ వాటా ఇవ్వాలని శ్రీ శ్రీరామమూర్తి సూచించారు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (కాంగ్రెసు) కూడ భూమిశిస్తువసూలు అధికారంతోసహా పంచాయతీలకు అధికారాలు ఎక్కువగా ఇవ్వాలని చెప్పారు.

శ్రీయుతులు గోకా రామలింగం, బాగారెడ్డి, పేట బాపయ్య అంశాలపై చర్చలో పాల్గొన్నారు.

శ్రీ పేట బాపయ్య (కాంగ్రెసు) సర్వేపద్ధతుల లోపాలవలన కలుగుతున్న ఇబ్బందులను వివరించి సెరువులను మరమ్మతు చేయకపోయినా పన్ను వసూలు చేస్తున్నారన్నారు.

సైనిక వైద్యదళంలో శాశ్వత కమీషన్లు

200 మంది అవకాశం: శ్రీ కృష్ణమీనన్ విరమణ

న్యూఢిల్లీ, మార్చి 7: సైనిక వైద్య దళంలో స్వల్పకాలిక ఉద్యోగాలలో వున్న ఆఫీసర్లలో సుమారు 200 మందికి త్వరలో శాశ్వతమైన రెగ్యులర్ కమిషన్లు మంజూరు కాగలవని కేంద్రరక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ గత రాత్రి లక్నోలోని సైనిక వైద్య దళ కేంద్రం తొలి పునర్నివేశోత్సవం సందర్భంలో జరిగిన విందులో ప్రకటించారు.

ఈ దళానికి చెందిన స్త్రీ వైద్య ఉద్యోగులకు కూడ పురుషులతో సమానంగా శాశ్వతమైన రెగ్యులర్ కమిషన్లు యివ్వడం ఈ దళ చరిత్రలో పేర్కొనదగ్గ ఘట్టమని కూడా రక్షణ మంత్రి తెలియచేశారు.

సైనిక వైద్య దళంవారు 100 సంవత్సరాలుగా యుద్ధకాలంలో సేవ, శాంతి కాలంలో సేవ, చేసిన సేవలను రక్షణ మంత్రి శ్లాఘించారు. త్రివిధ బలాల ప్రధానులు, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఒ. పుల్లారెడ్డి, అనేకమంది రిటైర్డు సీనియర్ ఉద్యోగులు, సాయుధ బలాల వైద్యశాఖ డైరెక్టరు జనరలు లెఫ్టినెంటు జనరలు బి. చౌదరి, సైనిక వైద్యశాఖ డైరెక్టరు మేజరు జనరలు బి. యం. రావు ఈ విందుకు హాజరైనారు.

గౌడ విద్యార్థి వసతి గృహ వార్షికోత్సవం

వెనుకబడిన విద్యార్థులకు మంత్రుల సలహా

హైదరాబాదు, మార్చి 9: వెనుకబడిన కులాలకు చెందిన విద్యార్థులు సాంకేతిక విద్యాశిక్షణను పాంపొందుతూ తపరిశ్రమలను సాగించి దేశ సౌభాగ్యాభివృద్ధికి తోడ్పడాలని రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు నిన్న సాయంత్రం గౌడవిద్యార్థి వసతిగృహ వార్షికోత్సవంలో చెప్పారు. పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు అధ్యక్షత వహించారు.

వసతిగృహ కార్యదర్శి శ్రీ ప్రకాశలింగం వసతిగృహానికి అధికసహాయం రాకపోగా వున్నసహాయంకూడ తగ్గిపోతోందని తెలియజేశారు.

వెనుకబడిన విద్యార్థులు అగ్రకులాలవారితో సమానంగా వృద్ధిలోకి రావాలనీ వసతిగృహానికి సహాయం ఇప్పించే విషయం విచారిస్తామని శ్రీ కళా వెంకటరావు అన్నారు.

రెవిన్యూ మంత్రి శ్రీ వెంకటరావు మాట్లాడుతూ నీరా విని యోగం విషయంలో శ్రీ వెంకటయ్య ప్రణాళికపై త్వరలో నిర్ణయానికి రాగలమన్నారు. నీరాసంఘాలలో అవినీతిని అంతంచేయడానికే మూడుమార్గాలతోటపన్ను విధించ ప్రభుత్వం తలపెట్టిందన్నారు.

స్థానికపాలనమంత్రి శ్రీ జి. సంజీవయ్య మాట్లాడుతూ కలవారిదగ్గర రుసుము వసూలుచేసి లేనివారి జోలికి పోకుండా విడిగ వుంచితే ప్రభుత్వం సహాయం చేయగలదని చెప్పారు.

ఉపసభాపతి శ్రీ కొండా లక్ష్మణ్ వెనుకబడినజాతులకు తగినంత సహాయాన్ని ప్రభుత్వం చేయలేనందుకు తమ విచారాన్ని వెలిబుచ్చారు.

శ్రీ ధర్మభిక్షం ప్రభృతులు మాట్లాడాక ఆటపాటల్లో నెగ్గినవారికి బహుమతులు పంచిపెట్టారు.

జఫర్‌గడ్, మార్చి 6: వరంగల్ జిల్లా జఫర్‌గడ్ గ్రామంలో మరుసంతకు జిల్లా కలెక్టరు ఈనెల 16 న ప్రారంభోత్సవం చేస్తారు.

ప్లాజా-మద్రాస్. తేది 12-3-59 గురువారం గొప్ప విడుదల

రోజూ మ॥ 3-30; సా॥ 6-30; రాత్రి 9-30. అడ్వాన్సు బుకింగు వసతికూడా ప్రతిదినం కలదు.

ఈ యేడాది వారు చూచిన వానిలో క్లాసు గొప్ప సంగీత హాస్య చిత్రం.

"సి...ఏ...టి క్యాట్ మానేబిల్లి...హాం ముహబత్ కరేగా
ఓబాబూ ఓలాలా మోసం దేఖో ఛాలా...సీఖ్ లేబాబూ ప్యార్ కా జాదూ...

ఇవన్నీ చిత్రంలో చూడాలంటే

ఎస్. డి. నరంగ్ చిత్రం

'ఢిల్లీ-కా-రంగ్'

(భారత చలనచిత్రంలో మొదటిసారిగా గేవాకలర్‌లో వాటర్‌కాలెట్)

తారాగణం: నూతన్, కిశోర్, స్మృతిబిశ్వాస్.

హాస్యసంగీతం: రవి

12-3-59 తేదీనుండి గెయిటి .... తిరుచినాపల్లి



Printed and Published for Nageswar Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St. Madras-1. Editor S. Sambhu Prasad